




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :04 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 06 - సెప్టెంబర్- 2025


## భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం

### ట్రూత్ సోషల్ లో ట్రంప్ ఆసక్తికర పోస్ట్

### ఇండియా, రష్యా, చైనాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలని వ్యంగ్యం

### మూడు దేశాల అధినేతల ఫొటోను షేర్ చేసిన ట్రంప్



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. "మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో మిగతా..2లో

## భారత్, రష్యాకు దూరమయ్యాం

### పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేసిన ట్రంప్



ఢిల్లి : భారత్, రష్యాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీకి దూరమయ్యామంటూ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. భారత్‌తోపాటు రష్యాకు కూడా దూరమైనట్లు తెలిపారు. ఆ దేశాలు చీకటి చైనా చేతిలో పడ్డట్లు కనిపిస్తోందని తెలిపారు. ఈ మేరకు పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేశారు.

### సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా!

షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్, వ్యంగ్యంగా పోస్ట్ పెట్టారు. మిగతా..2లో

## కుటుంబ వివాదానికి కార్పొరేట్ ముసుగు

### అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారు'



- మాజీ సీఎం జగన్, భారతిరెడ్డిలపై చెన్నై ఎన్‌సీఎల్‌ఏటీకి నివేదించిన సరస్వతి పవర్ లిమిటెడ్
- హైదరాబాద్ ట్రైబ్యునల్ తీర్పును నిలిపివేయాలని అప్పీలు

అమరావతి : వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంలోని వివాదాలకు మాజీ సీఎం జగన్, భారతిరెడ్డిలు కార్పొరేట్ ముసుగు వేస్తున్నారని చెన్నై జాతీయ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)కి సరస్వతి పవర్ లిమిటెడ్ నివేదించింది. జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీల వాటాలను వైఎస్ విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డిల పేరుతో బదలాయింపు చట్టబద్ధంగా జరిగినా, వారి కుటుంబ వివాదాల్లోకి కంపెనీని లాగుతున్నారని, దీనివల్ల కంపెనీకి నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. మిగతా..2లో

## పెట్టుబడుల సాధనకు

# సహకారమివ్వండి

### ప్రధాని మోదీని కోరిన మంత్రి లోకేశ్

- దిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



మిగతాది 2లో

ఢిల్లి : ప్రధాని నరేంద్ర మోదీతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో లోకేశ్ చర్చించారు. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని కోరారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి

# ఏపీ ప్రభుత్వం ఆమోదం..

### గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట

- ప్రతి హెల్త్ క్లినిక్ కు రూ. 55 లక్షలు ఖర్చు
- భవన నిర్మాణానికి రూ. 42 లక్షల కేటాయింపు
- ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ తదితరాలకు రూ. 13 లక్షలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,309 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు) నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.217.10 కోట్ల నిధులను విడుదల చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటికి అదనంగా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మరో 696 కొత్త భవనాల నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. మిగతా..2లో

## దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు

# ఇప్పట్లో అసాధ్యం

- స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి
- బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకే పన్ను అన్యాయమన్న మంత్రి
- పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే ఆలోచన లేదని స్పష్టం



ఢిల్లి : దేశవ్యాప్తంగా 'ఒకే దేశం-ఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. మిగతా..2లో

## దర్భంగ' దంగల్- మోదీ ఎమోషనల్ వ్యాఖ్యలతో

# బిహార్ రాజకీయం కొత్త మలుపు

- మహిళా ఓటర్లు ఏం చేయబోతున్నారు?
- దర్భంగ ఘటనపై ప్రధాని మోదీ ఎమోషనల్ వ్యాఖ్యలు
- మహిళా ఓటర్లు లక్ష్యంగా ఎన్‌డీఏ కూటమి ప్రచార కార్యాచరణ



మిగతాది 2లో

ఢిల్లి: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిహార్ రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. మొన్నటి వరకు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పై విపక్షాలు చేసిన ఆరోపణల గురించి వాడివేడి చర్చ జరగగా, ఇప్పుడు మహిళా లోకం ఆత్మగౌరవ అంశం తెరపైకి వచ్చింది. తన మాతృమూర్తిపై బిహార్‌లోని దర్భంగలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన అసభ్య వ్యాఖ్యలపై ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్వేగంతో స్పందించారు. మహిళల ఉనికికి సంబంధించిన ఈ అంశంపై కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీలను నిలదీయాలని మహిళా ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో ఏం జరగబోతోంది ? మహిళా ఓటర్లు ఎటువంటి తీర్పు ఇవ్వబోతున్నారు ? ఈ అంశం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి కలిసొస్తుందా ? గత అనుభవాలు ఏం చెబుతున్నాయి ? ఈ కథనంలో చూద్దాం.

### ప్రధాని మోదీ ఎమోషనల్ వ్యాఖ్యల ఎఫెక్ట్

ఆగస్టు 27న జరిగిన దర్భంగ ఘటనపై సెప్టెంబరు 2న (మంగళవారం) ప్రధాని మోదీ ఎమోషనల్ అయ్యారు. దీన్ని బిహార్ ఎన్నికల సంగ్రామంలో కీలక ఘట్టంగా రాజకీయ పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఉద్వేగంతో మోదీ చేసిన వ్యాఖ్యల ప్రభావం బిహార్‌లోని

## రాష్ట్రపతికి జిన్‌పింగ్ లేఖపై

### ఎంఈఏ స్పందనిదే..




- అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఇండియాతో సంబంధాల పునరుద్ధణకు ఆసక్తి కనబరుస్తూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలో
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రహస్య లేఖ రాసినట్టు 'బ్లూమ్‌బెర్గ్' ఒక కథనం ప్రచురించింది.

## తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

- ప్రతిగ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే
- విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలి
- మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవం కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. హైదరాబాద్?లోని మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని, ప్రతిగ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులేనని చెప్పారు. ఆనాడు జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని, తెలంగామ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకున్నారో ఆలోచించుకోవాలని ప్రశ్నించారు? ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నామని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకంటే నాణ్యమైన విద్య అందస్తామని ప్రతిజ్ఞ చేద్దామని సీఎం రేవంత్? రెడ్డి చెప్పారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం

### రాజ్యాంగం కల్పించిన హక్కు




హైదరాబాద్ : ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం.. గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట

(ప్రతి హెల్త్ క్లినిక్ యూనిట్ నిర్మాణానికి మొత్తం రూ.55 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఇందులో భవన నిర్మాణం కోసం రూ.42 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం మరో రూ.13 లక్షలు వినియోగించనున్నారు. గ్రామీణ, ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో నివసించే నిరుపేద ప్రజలకు మెరుగైన, సులభతరమైన వైద్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని, అదే సమయంలో ఆరోగ్య సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు భావిస్తున్నారు.

## పెట్టుబడుల సాధనకు సహకారమివ్వండి

అలానే రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక రకాల సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తగిన సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మోదీకి లోకేశ్ వివరించారు. దీనికి ప్రధాని స్పందిస్తూ రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. అలానే యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా మోదీకి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్ 4 నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానిని కలవడం విశేషం. మంత్రి లోకేశ్? ఒకరోజు ఢిల్లీ పర్యటన ముగించుకుని అమరావతి బయల్దేరారు. ఆ పార్టీకి బుద్ధి చెప్పాలి: టీచర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వైఎస్సార్సీపీ చర్యల్ని మంత్రి నారా లోకేశ్ ఖండించారు. ఫేక్ హ్యాండిల్స్ ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. వైఎస్సార్సీపీ తన ఫేక్ హ్యాండిల్‌లో ఒక ఫొటోను షేర్ చేసిందని పేర్కొన్నారు. వేరే రాష్ట్రంలో ఆ ఘటన జరిగితే ఏపీలో పని చేస్తున్న టీచర్లు మద్యం తాగి బెంచీల కింద పడుకుంటున్నారన్న రీతిలో అతి జుగుప్సాకరంగా అందులో వ్యాఖ్యానం ఉందని ఇది చాలా బాధాకరమని మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో వేరే రాష్ట్రంలో వచ్చిన ఫొటోను ఏపీలో జరిగినట్లు చెప్పడం క్షమించరాని నేరమని గురువుల పట్ల కూడా నీతిబాహ్యమైన చర్యలతో వైఎస్సార్సీపీ మరింత దిగజారిందని అన్నారు. ఇలాంటి నేరాలను ఇప్పటికే వాళ్లు చాలా చేశారని ఇంక ఆ పార్టీ చర్యల్ని అర్థం చేసుకుని తగిన రీతిలో స్పందించాల్సిందిగా టీచర్లను కోరుతున్నానని మంత్రి లోకేశ్ అన్నారు.

## దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు ఇప్పట్లో అసాధ్యం

దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు.

## భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం

జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది. సుంకాల మీద సుంకాలు విధిస్తుండడంతో ఇరుదేశాల మధ్య ఎడం పెరిగిపోయింది.

## రాష్ట్రపతికి జిన్‌పింగ్ లేఖపై ఎంఈఏ స్పందనిదే..

న్యూఢిల్లీ: న్యూఢిల్లీతో సంబంధాల పునరుద్ధరణ కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రహస్య లేఖ పంపినట్టు మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని కేంద్రం కొట్టివేసింది. వార్తను ప్రచురించే ముందు బాధ్యతతో వ్యవహరించాలని మీడియాను కోరింది. 'మీడియాలో వచ్చిన కథనం మా దృష్టికి వచ్చింది. లేఖ రాయడంలో ఎంతమాత్రం నిజం లేదు' అని ఎంఈఏ ప్రతినిధ రణ్‌ధీర్ జైశ్వాల్ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. వార్తను రిపోర్ట్ చేసేటప్పుడు మీడియా మిత్రులు తగిన బాధ్యతతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఇండియాతో సంబంధాల పునరుద్ధణకు ఆసక్తి కనబరుస్తూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రహస్య లేఖ రాసినట్టు 'బ్లూమ్‌బెర్గ్' ఒక కథనం ప్రచురించింది. యూఎస్‌తో ఎలాంటి డీల్ కుదుర్చుకున్నా అది చైనా ప్రయోజనాలకు భంగకరమవుతుందని జిన్‌పింగ్ ఆందోళన వ్యక్తం చేసినట్టు ఒక భారత అధికారిని ఉటంకిస్తూ ఆ కథనం పేర్కొంది.

### జిన్‌పింగ్‌తో మోదీ కీలక భేటీ

2020 గల్వాన్ ఘర్షణల అనంతరం క్షీణించిన భారత్-చైనా సంబంధాలను తిరిగి మెరుగుపరుచుకునేందుకు భారత్-చైనా ఇటీవల ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఎస్‌సీఓ సదస్సులో పాల్గొనేందుకు చైనాలోని టియాంజిన్ వెళ్లారు. జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక భేటీ జరిపారు. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం ప్రాతిపదికగా చైనాతో సంబంధాలను ముందుకు తీసుకువెళ్లేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉందని మోదీ ప్రకటించారు. ఇండియా-చైనా మిత్రులుగా ఉండాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాన్ని భారత్ వ్యతిరేకించడాన్ని బహిరంగంగానే సమర్థించారు. ఈ క్రమంలోనే చైనాకు భారత్, రష్యా లొంగిపోయాయని ట్రంప్ శుక్రవారంనాడు సంచలన వ్యాఖ్యలు చేసారు.

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు

ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా%ొ% రాజ్యాంగాన్ని పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్‌ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్‌ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## హైదరాబాద్ మెట్రో గుడ్‌న్యూస్

గణేశ్? నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్? సిద్ధమైంది. నిమజ్జన ఉత్సవాలను చూసేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తారు. వారంతా తిరుగు ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి ప్రయాణికుల కోసం హైదరాబాద్? మెట్రో శుభవార్త చెప్పింది. అన్ని మెట్రో స్టేషన్ల నుంచి రేపు (శనివారం) ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. దీంతో నిమజ్జనాన్ని చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఊరటను కలిగిస్తుంది.మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్? వినాయకుడి నిమజ్జనం : గణేశ్? ఉత్సవాలకు సంబంధించి గత 20 రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశామని హైదరాబాద్? నగర సీపీ సీవీ ఆనంద్? తెలిపారు. వినాయక నిమజ్జనాలకు సంబంధించి చెరువులను అన్నింటినీ పరిశీలించినట్లు వివరించారు. రేపటి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ట్యాంక్?బండ్?, హుస్సేన్? సాగర్?, ఎన్టీఆర్? ఘాట్? వద్ద 40 క్రేన్లు ఏర్పాటు చేశామని హైదరాబాద్? సీపీ సీవీ ఆనంద్? తెలిపారు. పోలీసుల సూచనల మేరకు మండపాల నుంచి వెళ్లాలని సూచించారు. వాహనాలు, విగ్రహాలు ఎత్తు ఎక్కువగా ఉంటే పోలీసుల అనుమతితో నిమజ్జనానికి తీసుకెళ్లాలని చెప్పారు. హైదరాబాద్?లో ప్రతి ఏరియాపై మ్యాప్? వేసుకొని రూట్స్? డిసైడ్? చేశామన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు అనుసరించాలని కోరారు. రోడ్లపై డైవర్షన్? ఉన్న చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్? వినాయకుడి నిమజ్జనం పూర్తి చేస్తామని సీపీ ఆనంద్? స్పష్టం చేశారు.

# దర్భంగ' దంగల్- మోదీ ఎమోషనల్ వ్యాఖ్యలతో బిహార్ రాజకీయం కొత్త మలుపు

మొదటి పేజి తరువాయి

మహిళా ఓటర్లతో పాటు పురుష ఓటర్లపైనా పడుతుందని అంటున్నారు. "ఒక తల్లిని అవమానించడాన్ని భారత భూమి ఎప్పుడూ సహించదు" అని మోదీ చెప్పారు. ఈ అంశం బిహార్‌లోని మహిళా ఓటర్లను ఆలోచింపజేసే అవకాశం ఉంది. బిహారీలు ఛఠీ మైయా దేవతకు ఎంతో భక్తితో పూజలు చేస్తుంటారు. సూర్య దేవుడి సోదరే ఛఠీ మైయా దేవత అని వారు నమ్ముతారు. ఛఠీ మైయా దేవతను పూజిస్తే సంతానం ప్రాప్తిస్తుందని విశ్వసిస్తారు. "మా అమ్మను అవమానించేలా మాట్లాడినందుకు ఛఠీ మైయాకు ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు క్షమాపణ చెప్పాలి" అని ప్రధాని మోదీ డిమాండ్ చేశారు. తద్వారా ఛఠీ మైయా దేవతను ఆరాధించే బిహారీలతోనూ ఆయన కనెక్ట్ అయ్యారు. "మా అమ్మను అవమానించేలా మాట్లాడిన వాళ్లను జవాబుదారీగా నిలపాల్సిన బాధ్యత బిహార్‌లోని ప్రతీ కొడుకుపై ఉంది" అని మోదీ చెప్పారు. తద్వారా బిహార్‌లోని పురుష ఓటర్లనూ మోదీ కనెక్ట్ అయ్యారు.

### ప్రధాని మోదీ ఏమన్నారు ?

"మహిళా శక్తిని గౌరవించే గొప్ప సంప్రదాయానికి నెలవు బిహార్. అటువంటి గొప్ప బిహార్ గడ్డపై మా అమ్మను అవమానించేలా మాట్లాడారంటే నమ్మలేకపోతున్నాను. ఆర్‌జేడీ-కాంగ్రెస్ స్టేజీపై నుంచే అలాంటి కూతలు కూశారు. మా అమ్మ ప్రస్తుతం భౌతికంగా ఈ లోకంలో లేదు. పైగా ఆమెకు రాజకీయాలతో సంబంధమే లేదు. అయినా తప్పుడు భాషతో మా అమ్మను అవమానించారు. దీనివల్ల ఏర్పడిన బాధను నేను బిహార్ తల్లులు, సోదరీమణులు, కుమార్తెల కన్నీళ్లలో స్పష్టంగా చూడగలిగాను. అమ్మపై అసభ్యంగా మాట్లాడినందుకు మోదీ మిమ్మల్ని క్షమిస్తాడు. కానీ ఒక తల్లికి జరిగిన అవమానాన్ని భారత భూమి ఎప్పుడూ సహించదు. అందుకే ఛఠీ మైయాకు ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు క్షమాపణలు చెప్పాలి. ఈ చేష్టకు పాల్పడిన వాళ్లను జవాబుదారీగా నిలపాల్సిన బాధ్యత బిహార్‌లోని ప్రతీ కొడుకుపై ఉంది. ఆ పార్టీల నాయకులు ఏ వీధికి, ఏ నగరానికి వచ్చినా ప్రతీ తల్లి, సోదరి నిలదీయాలి. వారి నుంచి సమాధానాలు



అడగాలి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్వేగంగా వ్యాఖ్యానించారు.

మహిళా ఓటర్లు లక్ష్యంగా ఎన్‌డీఏ కార్యక్రమాలు

ప్రధాని మోదీ వ్యాఖ్యల నేపథ్యంలో సెప్టెంబరు 4న బిహార్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. దర్భంగ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ క్షమాపణలు చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. తదుపరిగా బిహార్ వ్యాప్తంగా పర్యటించేందుకు అధికార ఎన్‌డీఏ కూటమి మహిళా మోర్చా సిద్ధమవుతోంది. మహిళా మోర్చా కార్యకర్తలు నిర్వహించే ర్యాలీలలో ఎన్‌డీఏ కూటమికి చెందిన అగ్రనేతలు కూడా పాల్గొననున్నారు. బిహార్‌లోని మహిళా ఓటర్లు లక్ష్యంగా ఈ కార్యక్రమాలను ఎన్‌డీఏ కూటమి ముందుకు తీసుకెళ్లనుంది.

### మోదీ, నీతీశ్ కుమార్

దశలవారీగా ఉద్యమాన్ని నిర్వహించడానికి సిద్ధం

"విపక్ష ఇండియా కూటమిది ఇతరులను దూషించే సంస్కృతి. వారికి మహిళలను ఎలా గౌరవించాలో తెలియదు. దర్భంగ ఘటనపై బిహార్ మహిళలు ఆగ్రహంతో, బాధతో ఉన్నారు. దీనిపై మేం వీధుల్లోకి అడుగుపెట్టడానికి రెడీ అవుతున్నాం. ఇందులో భాగంగానే తొలుత బిహార్ బంద్‌కు పిలుపునిచ్చాం. ఆ తర్వాత దశలవారీగా ఉద్యమాన్ని నిర్వహించడానికి మేం సిద్ధమవుతున్నాం. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ క్షమాపణలు చెప్పే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని బిహార్ బీజేపీ అధికార ప్రతినిధి అనామిక పాశ్వాన్ వెల్లడించారు.

### మోదీ వ్యాఖ్యలకు విపక్షాల కౌంటర్ ఎటాక్

మరోవైపు, బీజేపీ చేస్తున్న విమర్శలకు మహాఘట్?బంధన్? కూటమిలోని పార్టీలు కూడా కౌంటర్ ఎటాక్ చేస్తున్నాయి. గతంలో మహిళలపై బీజేపీ నేతలు చేసిన కామెంట్స్?ను ఇప్పుడు తెరపైకి తెస్తున్నారు. ఇతరుల తల్లులను దుర్భాషలాడిన చరిత్ర వాళ్లదేనని రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. సోనియా గాంధీపై చేసిన చౌకబారు వ్యాఖ్యలు అందరికీ తెలుసని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి రాజేశ్ రాథోడ్ చెప్పారు.

ఇతరుల తల్లులను దుర్భాషలాడిన చరిత్ర వాళ్లది : తేజస్వీ

"మహిళలు, మాతృమూర్తులను ఎవరైనా గౌరవించాల్సిందే. వారు పూజనీయులు. ప్రధాని మోదీ తల్లిని కొందరు దుర్భాషలాడిన సంఘటన ఖండించదగినది. కానీ బీజేపీ నాయకులు, నరేంద్ర మోదీకి ఇతరుల తల్లులను దుర్భాషలాడిన చరిత్ర ఉంది. వారు ఈ చౌకబారు సంస్కృతికి అతీతంగా ఎదగాలి. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ల హక్కుల యాత్ర విజయం సాధిస్తుందనే భయంతోనే ఈ అంశాన్ని బీజేపీ పెద్దదిగా చేస్తోంది. బిహారీల నిజమైన సమస్యలపై చర్చించడానికి బీజేపీ సిద్ధంగా లేదు" అని రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ పేర్కొన్నారు.

సోనియా గాంధీపై చేసిన చౌకబారు వ్యాఖ్యలు అందరికీ తెలుసు : కాంగ్రెస్

"ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ కానీ, తేజస్వి యాదవ్ కానీ వ్యాఖ్యలు చేయలేదు. అలాంటప్పుడు వాళ్లిద్దరు ఎందుకు క్షమాపణలు చెబుతారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపించినందు వల్లే ఈ అంశాన్ని పెద్దగా చేసి చూపిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే బీజేపీకి చెందిన చాలామంది పెద్ద నాయకులు మా నాయకులపై గతంలో ఎన్నో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళా నేతలపై బీజేపీ నాయకులు, ప్రధానమంత్రి మోదీ ఎలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేశారో అందరికీ తెలుసు. ఏ మహిళపై అసభ్య వ్యాఖ్యలు చేసినా మేం సమర్థించం. అలాంటి ఘటనలను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది" అని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి రాజేశ్ రాథోడ్ చెప్పారు.

# కుటుంబ వివాదానికి కార్పొరేట్ ముసుగు - అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారు'

మొదటి పేజి తరువాయి

విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేరుతో వాటాలను బదలాయిస్తూ సరస్వతి పవర్ బోర్డు తీర్మానాన్ని, దీని ప్రకారం రిజిస్టర్‌లో సభ్యుల పేర్లను మార్చడాన్ని సవాలు చేస్తూ జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీలు హైదరాబాద్ ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ దాఖలు చేయగా వాటాల బదలాయింపును రద్దు చేస్తూ, జగన్ తదితరుల పేర్లను పునరుద్ధరించాలంటూ జులై 29న తీర్పు వెలువరించిన విషయం విదితమే. ఆ తీర్పు చట్టవిరుద్ధమని, దాని అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ చెన్నై ఎన్‌సీఎల్ఏటీలో సరస్వతి పవర్ లిమిటెడ్ అప్పీలు దాఖలు చేసింది. విజయమ్మకు సంపూర్ణ హక్కులు : 'మొదట సరస్వతి కంపెనీకి జగన్ డైరెక్టర్‌గా ఉండేవారు. వాటాలను తల్లికి గిఫ్ట్‌డీడ్ చేసి, డైరెక్టర్ పదవి నుంచి తప్పుకున్నారు. అంటే, కంపెనీతో సంబంధాలు వదులుకున్నారు. వివాదం తలెత్తకముందు కూడా విజయమ్మ 48.99%తో పెద్ద వాటాదారు. జగన్‌కు 29.88%, భారతిరెడ్డికి 16.30%, క్లాసిక్ రియాల్టీకి 4.83% వాటాలుండేవి. 2021 జులై 26లో జగన్, భారతీరెడ్డిలు గిఫ్ట్‌డీడ్ చేసి ఇచ్చారు. దాంతో విజయమ్మకు సంపూర్ణ హక్కులు లభించాయి. విజయమ్మ, జనార్దన్‌రెడ్డిలు కంపెనీకి లేఖలు రాస్తూ వాటాల బదలాయింపు పత్రాలు కనిపించలేదంటూ నోటరీ లేకుండా అఫిడవిట్‌లు సమర్పించగా, వాటిపై అభ్యంతరం వ్యక్తమైంది. నోటరీతో అఫిడవిట్ దాఖలు చేయడంతో 2024 జులై 2నాటి బోర్డు సమావేశంలో జగన్, భారతిరెడ్డిలు ఇచ్చిన గిఫ్ట్‌డీడ్, క్లాసిక్ రియాల్టీ విక్రయించిన వాటాలను విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేర్లతో బదలాయించడానికి తీర్మానం జరిగింది. జులై 6న వాటాల బదలాయింపు జరగ్గా విజయమ్మకు 99.75%, చాగరి జనార్దన్‌రెడ్డికి 0.25% ఉన్నాయి. ఆ తర్వాత కుటుంబ వివాదం గురించి ఆర్వోసీకి సమాచారం ఇచ్చారు' అని అందులో తెలిపారు. జప్తు కంటే ముందే వాటాల బదలాయింపు : '2019 ఆగస్టు 31న విజయమ్మకు, జగన్‌కు మధ్య ఎంఓయూ కుదిరింది. దీని ప్రకారం జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీ, సండూర్ పవర్ కంపెనీలకు సరస్వతిలో ఉన్న వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించేందుకు అంగీకారం కుదిరింది. సరస్వతి వాటాల తక్షణ బదలాయింపునకు అవకాశం ఉంది. ఎందుకంటే సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో నిందితుల జాబితాలో సరస్వతి లేదు. వాటాల బదలాయింపు జరిగిన చాలాకాలం తర్వాత ఈ ఏడాది మార్చి 31న వాటాల జప్తు జరిగింది' అని ఎన్‌సీఎల్ఏటీ దృష్టికి సరస్వతి పవర్ తీసుకొచ్చింది. 'క్లాసిక్ రియాల్టీకి ఉన్న 71.50 లక్షల వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించడాన్ని సవాలు చేయలేదు. 11,37,874 వాటాలను విజయమ్మ రూ.3.07 కోట్లకు కొనుగోలు చేయగా, జగన్ 74.26 లక్షలు, భారతి 40.50 లక్షల వాటాలను గిఫ్ట్‌గా ఇచ్చారు. వాటాల కొనుగోలుపై ఎక్కడా వివాదం లేదు' అని చెప్పింది. రద్దు చేస్తే పలు ఇబ్బందులు : జగన్ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు, రాతపూర్వకంగా సమర్పించిన వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా హైదరాబాద్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించిందని తెలిపింది. వాస్తవాలన్నీ కంపెనీకి అనుకూలంగా ఉన్నాయని, లావాదేవీలను విశ్వసించి చట్టప్రకారం వాటాలను విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేర్లతో బదలాయించి రిజిస్టర్‌లో పేర్లను నమోదు చేసినట్లు తెలిపింది. దీన్ని రద్దు చేయడం వల్ల కంపెనీ నిర్వహణతో పాటు పలు ఇబ్బందులకు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. సెక్షన్ 59 పరిధిని దాటి కుటుంబ వివాదాల్లో మౌఖిక అవగాహనలను ఆధారంగా తీసుకుని హైదరాబాద్ ట్రైబ్యునల్ వెలువరించిన తీర్పును రద్దు చేయాలని కోరింది. సరస్వతి కంపెనీ తరపున న్యాయవాది ఎం. మహర్షి విశ్వరాజ్ ఈ అప్పీలు దాఖలు చేశారు. దీనిపై త్వరలో విచారణ జరగనుంది.

# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

మొదటి పేజి తరువాయి

అక్కడి విద్యావిధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమన్న ఆయన తనకూ స్వార్థం ఉందని టీచర్లు బాగా పనిచేస్తే రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. అందరం కలిసి కష్టపడదాం : టీచర్లే కష్టపడితే తాను సీఎం అవుతా అనట్లేదని, మీతో పాటే తాను కష్టపడతానని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. తాను ఫామ్‌హౌస్‌లో పడుకుంటా మళ్లీ సీఎంను చేయండి అనట్లేదని పరోక్షంగా విమర్శలు చేశారు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని వెల్లడించారు. ఐటీఐలు అప్‌గ్రేడ్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చామని, ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే తనకే మతిపోతుందని సీఎం అన్నారు. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్ ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి : సీఎం రేవంత్‌రెడ్డి

"తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పనిచేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. టీచర్లే కష్టపడండి నేను సీఎం అవుతా అనట్లేదు మీతో పాటే నేనూ కష్టపడతా" - రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రి దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీనే 16 స్వర్ణ పతకాలు సాధించిందని రేవంత్? రెడ్డి అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండని వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. చదివితేనే



భవిష్యత్ కాదని క్రీడల్లో రాణించినా భవిష్యత్ ఉంటుందని అన్నారు. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీలుగా ప్రస్తుతం ఉన్నారని ప్రశంసించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు గంజాయి పెడ్లర్‌గా మారుతున్నారని, డ్రగ్స్ వ్యసనాలు చిన్న మండలాలకు వ్యాపించిందని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ ఫోర్స్ తీసుకొచ్చినట్లు తెలిపారు. మూతపడే పరిస్థితికి ఓయూ : చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదని, విద్యార్థులకు గత ప్రభుత్వం సరైన ఆహారం అందించలేదని సీఎం రేవంత్?రెడ్డి ఆక్షేపించారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని, కొత్త నియామకాలను గత ప్రభుత్వం నియమించలేదని, గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా వర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చానన్న సీఎం రేవంత్? గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలని, పిల్లలు ఎక్కువ సమయం వారి వద్దే ఉంటారని అన్నారు. పిల్లలతో కలిసే టీచర్లు మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. 3 లక్షల మంది విద్యార్థులు కొత్తగా : గత ప్రభుత్వానికి వర్సిటీలకు వీసీలను నియమించడానికి తీరిక కూడా లేదని, దానిలో కూడా రాజకీయాలు చేసిందని సీఎం రేవంత్? రెడ్డి ఆక్షేపించారు. ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని కొనియాడారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అత్యంత వివాదాస్పదమైన విద్యాశాఖను తీసుకోవద్దని తనకు కొందరు సూచించారన్న సీఎం అయినా సరే స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్? గణపతిని దర్శించుకున్న సీఎం : అంతకు ముందు సీఎం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రేవంత్?రెడ్డి తీర్థప్రసాదాలను స్వీకరించారు. 71 ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణపతిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించిందని, దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు హైదరాబాద్?లోని ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందిందని సీఎం అన్నారు. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈ రోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తోందని, గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించిందని, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నామన్నారు. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# భారత్?, రష్యాకు దూరమయ్యాం

మొదటి పేజి తరువాయి

"భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అంటూ సెటైరికల్?గా పోస్ట్ చేశారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు.

### తామంతా ఒక్కటే అని సంకేతం!

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ, తామంతా ఒకటే అన్నట్లు సంకేతాలిచ్చారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించగా, వారి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు తాజాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### ట్రంప్?- మోదీ అనుబంధం మాయమైంది!

మరోవైపు, మోదీతో ట్రంప్‌కు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉండేదని ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ ఇటీవల తెలిపారు. అయితే ఇప్పుడది మాయమైందన్నారు. అమెరికా అధ్యక్షుడితో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన అవి అన్ని వేళలా



సమస్యల నుంచి గట్టెక్కించలేవని చెప్పారు. ఇది ప్రతి ఒక్కరికి పాఠం లాంటిదేనని ఆయన అన్నారు.

### వాస్తవానికి ఇది అసాధ్యం!

ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను ఆయా నేతలతో తనకున్న వ్యక్తిగత అనుబంధాల కోణంలో చూస్తారని జాన్ బోల్టన్ తెలిపారు. ఒకవేళ ఆయనకు పుతిన్‌తో సత్సంబంధాలు ఉంటే అమెరికా, రష్యాల మధ్య అనుబంధం ఉంటుందని పేర్కొన్నారు. అయితే వాస్తవానికి ఇది అసాధ్యమని వెల్లడించారు. ప్రధాని మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉండేదని అన్నారు.

### మోదీని రష్యా, చైనాకు చేరువ చేసింది!

ఇప్పుడది మాయమైందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రతి ఒక్కరికి పాఠం లాంటిదేనని అన్నారు. సత్సంబంధాలు కొన్నిసార్లు సాయపడొచ్చు కానీ, అన్ని వేళలా రక్షించవని అభిప్రాయపడ్డారు. అమెరికా- భారత్ సంబంధాలను వైట్ హౌస్ దశాబ్దాల వెనక్కి నెట్టిందని తెలిపారు. మోదీని రష్యా, చైనాకు చేరువ చేసిందని చెప్పారు. అమెరికా, ట్రంప్‌నకు ప్రత్యామ్నాయంగా బీజింగ్ తనను తాను ప్రదర్శించుకుందని బోల్టన్ అన్నారు.

### సొంత చట్టాలు ఉన్నాయ్?!

అదే సమయంలో భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని పుతిన్ ఇటీవల విమర్శించారు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని ట్రంప్?కు మందలించారు. భాగస్వాములతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టం చేశారు. భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలని, వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు ట్రంప్, రష్యా, భారత్?తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

## అమెరికా ఆధిపత్యం నిలిచేనా

చరిత్ర అనేది ఒక నిరంతర చైతన్య వాహిని. కఠినమైన న్యాయమూర్తి. ఎవరిపైనా పక్షపాతం చూపదు, ఎవరినీ కనికరించదు. ఎంతో గొప్పవారమని ఎవరు భావించినా, తామే శాశ్వత పాలకులమని, ఎప్పటికీ అధినాథులమని ఎవరు అనుకున్నా చరిత్ర ఎప్పుడూ అటువంటి వారికి ఒక గట్టి పాఠం నేర్పింది. అధికారం, సంపదతో పాటు మరేదీ శాశ్వతం కాదని చరిత్రలో పదే పదే రుజువయింది. ఇవి ఎప్పటికీ మరచిపోకూడని పాఠాలు. ఆ సత్యాలు వర్తమాన ప్రపంచానికి, ముఖ్యంగా నేటి అమెరికాకు వర్తిస్తాయి. వంద సంవత్సరాల క్రితం గ్రేట్ బ్రిటన్ సమస్త ప్రపంచానికి ఏకైక నాయకి. ప్రపంచ సంపదలో ఆ దేశానికి 20శాతం కంటే ఎక్కువ వాటా ఉండేది. మానవాళిలో నాలుగో వంతుకు పైగా జనాభా బ్రిటిష్ సామ్రాజ్య పాలనలో ఉండేది. వినూత్న వాణిజ్యాలు, కొత్త పరిశ్రమలు, నవ సాంకేతికతలు సమస్తమూ అన్నీ బ్రిటన్ నుండే ప్రభవించినట్టుండేవి. సప్త సముద్రాలపై బ్రిటిష్ నౌకాదళ సర్వాధిపత్యం తిరుగులేకుండా ఉండేది. లండన్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశదేశాల భవిష్యత్తును మార్చేవి. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో సూర్యుడు ఎప్పుడూ అస్తమించడు' అనేది కేవలం మాట కాదు, వాస్తవం. అయితే ఇరవయో శతాబ్ది పూర్వార్ధంలో సంభవించిన రెండు ప్రపంచ యుద్ధాలు బ్రిటన్‌ను గట్టిగా కుదిపేశాయి. ఆ యుద్ధాల వలన బ్రిటన్ సిరిసంపదలు అడుగంటిపోయాయి. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య పాలకుల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. వలస దేశాల్లో స్వాతంత్ర్య ఉద్యమాలు ఉధృతమయ్యాయి. తొలుత భారత్ విముక్తమయింది. ఆ తరువాత ఆసియా, ఆఫ్రికా దేశాలు క్రమంగా స్వతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించాయి. 20వ శతాబ్దం మధ్య నాటికే బ్రిటన్ ఒక సాధారణ యూరోపియన్ దేశంగా మారిపోయింది. ఇప్పటికీ అలాగే మిగిలిపోయి ఉంది. ఒకప్పుడు ప్రపంచాన్ని పాలించిన బ్రిటన్, నేడు తన గత చరిత్ర జ్ఞాపకాలతో కాలాన్ని నెట్టుకొస్తున్నది. రెండు శతాబ్దాల క్రితం యూరప్ ఖండంలో ఫ్రాన్స్ అత్యంత శక్తిమంతమైన దేశంగా వెలిగింది. నెపోలియన్ చక్రవర్తి సైన్యాలు యూరప్ అంతటినీ జయించాయి. నెపోలియన్ అజేయుడని భావించేవారు. ఫ్రెంచ్ సంస్కృతి, కళలు, భాష సమస్త ప్రపంచాన్నీ ఆకర్షించాయి. తన పాలన శాశ్వతమని నెపోలియన్ విశ్వసించాడు. ఆ వివేకరాహిత్యమే అతడిని దెబ్బ తీసింది. నిరంతర యుద్ధాలు ఫ్రాన్స్ ఆర్థిక వనరులను హరించివేశాయి. బ్రిటన్, ఇతర యూరోపియన్ దేశాలు సమైక్యంగా నెపోలియన్‌పై దండెత్తాయి. చివరికి అతడిని ఓడించి, ఒక సుదూర దీవిలో ఒంటరిగా బంధించాయి. ఫ్రాన్స్ ఆధిపత్యం తగ్గిపోయింది. ఆ తరువాత కూడా ఫ్రాన్స్ సాటిలేని ఒక సాంస్కృతిక, ఆర్థిక శక్తిగా నిలిచినా, సామ్రాజ్యాధిపత్యాన్ని మాత్రం కోల్పోయింది. నాలుగు శతాబ్దాల క్రితం స్పెయిన్ ప్రపంచ సముద్రాలపై తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. ఆసియాలోని ఫిలిప్పీన్స్‌లో మనీలా నుంచి ఉత్తర అమెరికాలోని మెక్సికో వరకూ సువిశాల భూభాగాలు స్పెయిన్ పాలనలో ఉండేవి. వెండి, బంగారం, సుగంధ ద్రవ్యాలు, పట్టుతో నిండిన నౌకలు తరలివచ్చేవి. స్పానిష్ రాజవంశం తమ పాలన దేవదత్తమని, శాశ్వతమని నమ్మింది. కానీ తన సంపదను సరైన విధంగా ఉపయోగించలేదు. మితిమీరిన ఖర్చులు చేసింది. ప్రబలిపోయిన మత అసహనం, యుద్ధాలు, దోపిడీలు... ఇవన్నీ స్పెయిన్ శక్తి సామర్థ్యాలను క్రమంగా క్షీణింపచేశాయి. 19వ శతాబ్దంలో లాటిన్ అమెరికా దేశాలు స్పెయిన్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం సాధించాయి. ఒకప్పుడు బంగారం, వెండి నిల్వలతో మెరిసిన స్పెయిన్ సామ్రాజ్యాన్ని కోల్పోయిన తరువాత యూరప్‌లో ఒక సాధారణ దేశంగా మిగిలిపోయింది. బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్%-% ఈ మూడు దేశాల పతనం వెనక ఒకే కారణం ఉన్నది%-% తాము శాశ్వతమని నమ్మడం. బ్రిటన్ తన పాలనా విధానమే ఉత్తమమని భావించింది. ఫ్రాన్స్ తన సైన్యం ఎప్పటికీ అజేయమని అనుకుంది. స్పెయిన్ తన బంగారం ఎప్పటికీ తరుగదని విశ్వసించింది. అయితే కాలం అన్నది ఎవరి కోసం ఆగదు. చరిత్ర ముందుకు సాగిపోయింది. ప్రతి సామ్రాజ్యం ఎప్పటికైనా కూలిపోతుందనే సత్యాన్ని స్పెయిన్, ఫ్రాన్స్, బ్రిటన్ చరిత్ర రుజువు చేసింది. ప్రస్తుత ప్రపంచంలో ఏకైక అగ్రరాజ్యంగా పేరుబడిన అమెరికా కూడా నెమ్మదిగా గతించిన సామ్రాజ్యాల బాటలో నడుస్తున్నది. ఇరవయో శతాబ్దం తొలినాళ్ల నుంచి ఇప్పటి వరకు అమెరికా తిరుగులేని ఆర్థిక, సైనిక శక్తిగా, సాంకేతిక ఆవిష్కరణలలో అగ్రగామిగా వెలుగొందింది. డాలర్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన కరెన్సీగా మార్చి, ఇతర దేశాలపై తన ప్రభావాన్ని చూపుతున్నది. అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ప్రతిభావంతులను ఆకర్షించే అవకాశాలు అన్నీ అమెరికాలోనే కేంద్రీకృతమయ్యాయి. అంతేకాదు, అనేక దేశాల్లో సైనిక స్థావరాలను నెలకొల్పి తన కుయుక్తిని ప్రదర్శిస్తున్నది. ప్రపంచ నాయకత్వం తనకు మాత్రమే సొంతం అనే అహంభావాన్ని సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తున్నది. అయితే కాలం మారింది. అంతర్గతంగా, బాహ్యంగా అమెరికా ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. దేశీయంగా రాజకీయ అస్థిరత పెరిగిపోతున్నది. పార్టీ విభేదాలు, విధానాల్లో అస్పష్టత, ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నాయి. ధనిక%-%పేదల మధ్య అసమానతలు ఆందోళనకర స్థాయికి చేరాయి. జాత్యహంకారం, వర్ణ వివక్ష ఇంకా పూర్తిగా అంతరించలేదు. ఫలితంగా, అమెరికా ప్రజలు ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వాలపై నమ్మకం కోల్పోతున్నారు. విదేశీ సంబంధాలలో కూడా అమెరికా పరిస్థితి మునుపటిలా లేదు. చైనా, భారత్, బ్రెజిల్, టర్కీ మొదలైన దేశాలు వేగంగా ఎదుగుతున్నాయి. సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలు పాశ్చాత్య దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో కూడా జరుగుతున్నాయి. ఒకప్పుడు అమెరికా చెప్పిన మాటే తుది నిర్ణయంగా

# మారిన శ్లాబుల మురిపెం

ఎటు చూసినా నిరాశామయ వాతావరణమే అలుముకుని అంతటా నిర్లిప్తత ఏర్పడిన తరుణంలో బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన అందరిలోనూ ఉత్సాహం నింపింది. ఈ క్షణం కోసం సామాన్యులు మొదలుకొని రైతులూ, చిరు వ్యాపారులూ, చిన్నా చితకా పరిశ్రమలవారూ ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. సరుకులు, సేవల పన్ను (జీఎస్‌టీ)ను హేతుబద్ధీకరిస్తూ, సాధారణ ప్రజానీకం వాడే అనేకానేక నిత్యావసరాలకు పన్ను తగ్గించటం లేదా పూర్తిగా ఎత్తేయటం... ఆరోగ్య బీమాకు పన్నుపోటు నుంచి మినహాయించటం తదితరాలు ఇప్పుడున్న గడ్డు పరిస్థితుల్లో ఊరట నిస్తాయి. సామాన్యుల్లో జీఎస్‌టీ 'గబ్బర్‌సింగ్ టాక్స్'గా అపకీర్తి పాలైందంటేనే వారిని ఎంతగా కష్టపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. త్వరలోనే పన్నుల హేతుబద్ధీకరణను అమలు చేయబోతున్నామని పదే పదే ప్రకటించటంతో జీఎస్‌టీ మండలి సమావేశమైనప్పుడల్లా అందరిలోనూ ఆశలు చిగురించేవి. తీరా మరిన్ని సరుకుల్ని జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావటంతో వారంతా బిత్తరపోయేవారు. ప్రధాన రాష్ట్రాల ఎన్నికలు జరిగినప్పుడూ, వార్షిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టినప్పుడూ జీఎస్‌టీ తగ్గింపుపై ఊహాగానాలు రావటం, చివరకు నిట్టూర్చటం రివాజైపోయింది. ఈ దశలో మొన్నటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్‌టీని సరళీకృతం చేయబోతున్నామని వెల్లడించారు. మొత్తానికి ఇప్పుడిక 5 శాతం, 18 శాతం పన్నుల విధానం అమలు కాబోతోంది. ఆరంభమైన మొదలుకొని జీఎస్‌టీని ఎవరూ మెచ్చింది లేదు. తమ ఆదాయ వనరులకు గండి కొట్టిందని రాష్ట్రాలూ, తమ జేబులు కత్తిరిస్తోందని మధ్యతరగతి జీవులూ,ఎంతో కష్టపడి సంపాదిస్తున్నది కాస్తా జీఎస్‌టీ పేరు మీద ప్రభుత్వం తన్నుకు పోతున్నదని వ్యాపారులూ ఆక్రోశిస్తూనే ఉన్నారు. జీఎస్‌టీ చిత్రవిచిత్రాలు పోయింది. వడాపావ్ వెన్నతో తింటే ఒక రకమైన పన్ను, అది లేకుండా తింటే వేరే రకం పన్ను వేయటాన్ని జనం జీర్ణించుకోలేకపోయారు. ఆ మధ్య నిర్మలా సీతారామన్ సమక్షంలో ఒక వ్యాపారవేత్త జీఎస్‌టీపై వెటకారంగా వ్యాఖ్యానించటం, ఆ వీడియో కాస్తా వైరల్ కావటంతో ఆయన కంగారుపడి మంత్రిని కలిసి క్షమాపణలు చెప్పటం అందరికీ తెలుసు. జీఎస్‌టీ అరాచకం అంతా ఇంతా కాదు. సబ్బు, షాంపూలపై 18 శాతం, స్కూలు పుస్తకాలు, పెన్సిళ్లు, రంగు పెన్సిళ్లు తదితరాలపై 12 శాతం, ఆఖరికి కోచింగ్ తీసుకుంటే 18 శాతం పన్నులతో ఎడాపెడా బాదటం అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. అయినా కేంద్రంలో కదలిక రాలేదు. అమెరికా విధించిన 50 శాతం సుంకాల వల్ల ఎదురుకాగల సమస్యల్ని దృష్టిలో ఉంచుకునే కేంద్రంలో కదలిక వచ్చిందని ఆర్థిక నిపుణులంటున్నారు. ఆ సంగతలా ఉంచితే ప్రజల్లో వినిమయాన్ని




పెంచి ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు తీసుకురావటానికి తాజా నిర్ణయాలు దోహదపడతాయి. ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవటానికి ఎంతసేపూ పరోక్ష పన్నులపైనే ఆధారపడతాయి. ప్రత్యక్ష పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో పోలిస్తే నిజానికిది చాలా తక్కువ. కానీ పారిశ్రామికవేత్తలనూ, సంపన్నులనూ నొప్పించటం ప్రభుత్వాలకు ఇష్టం ఉండదు. వాళ్లంతా ఉపాధి కల్పనలో పాలుపంచుకుంటున్నారన్న కారణం చెబు తారు. పరోక్ష పన్నుల్ని 'తిరోగమనం'గా అభివర్ణించేవారు కూడా ఉన్నారు. సినిమా టిక్కెట్లపై విధించే వినోదపు పన్నునే వారు ఉదాహరిస్తారు. సామాన్యుడికైనా, కోట్లకు పడగెత్తిన సంపన్నుడికైనా ఆ పన్ను ఒకేలా ఉంటుంది. అయితే పన్ను విధింపులో కాస్తంత హేతుబద్ధత చూపటం ద్వారా సామాన్యుల్ని కూడా సంతుష్టి పరచవచ్చు. అర్థశాస్త్రంలోని 'లేఫర్ కర్వ్' భావన అటువంటిదే. పన్నులు తక్కువగా ఉంటే సామాన్య జనం అధికంగా కొని ఖజానా ఆదాయాన్ని పెంచుతారని ఈ భావన చెబుతుంది. కానీ ప్రభుత్వాలు ఎంతసేపూ అధిక పన్నుల ద్వారా అధికాదాయం అనే ఆలోచనలోనే ఉంటాయి. అధిక పన్నులూ, వాటిని చెల్లించలేదంటూ వేధింపులూ వగైరాలను 'ట్యాక్స్ టెర్రరిజం'గా కొందరు అభివర్ణిస్తున్నారు. ఈ సంస్కరణలు మైలురాయి వంటివా... కాదా అన్నది రానున్న కాలంలో తేలిపోతుంది. పనిలో పనిగా జీఎస్‌టీ వల్ల రాష్ట్రాలకు కలుగుతున్న నష్టాన్ని భర్తీ చేసే యోచన కూడా చేస్తే దేశంలో ఫెడరలిజం వర్ధిల్లుతుంది.

# విద్యను పంచే కాంతిప్రదాతలు..

'నేను అధిరోహించిన పదవుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి నాకు అత్యంత ప్రియమైనది. అధ్యాపకుడిగా నేను పాఠాలు బోధించాను అని చెప్పుకోవడానికి ఎంతో గర్విస్తాను. నా దృష్టిలో అత్యంత ఆరాధ్య నియమైనది ఉపాధ్యాయ వృత్తి' అని భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అంటారు. బోధన మాత్రమే కాదు విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి, నిరంతరం వారిలో స్ఫూర్తి నింపుతూ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతున్న సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు.

అమెరికాను సామ్రాజ్యవాదాన్ని పారదోలలేమా? చైనాకు సాధ్యమయింది మనకు సాధ్యం కాదా?

### ఎలా జీవించాలో నేర్పేవారు..

ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే, ఆ విద్యను విద్యార్థులకు పంచే క్రాంతి ప్రదాతలు ఉపాధ్యాయులే. ఏ సమాజం అభివృద్ధి చెందాలన్నా విద్యారంగం అభివృద్ధి చెందాల్సిందే. జ్ఞానంపై పెట్టుబడి ఎల్లప్పుడూ సమాజానికీ అద్భుతమైన ఫలితాలను అందిస్తుంది. ఒక ఉపాధ్యాయుడు పుస్తకంలోని అక్షరాలను మాత్రమే కాదు జీవితంలో ఎలా జీవించాలో నేర్పుతాడు. విద్యార్థుల దృష్టి ప్రస్తుతం గ్యాడ్జెట్‌లపై, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాప్‌లపై ఎక్కువగా ఉంటుంది. వీటి ద్వారా అందుబాటులో బోలెడంత సమాచారం ఉంటుంది. ఆ సమాచారాన్ని సరియైన మార్గంలో ఉపయోగించే విధానాన్ని విద్యార్థులకు నేటి ఉపాధ్యాయులు నేర్పాల్సి ఉంది.

అధ్యాపకులకు ఈ గుణాత్మక విలువలుండాలి! తరగతి గదిలో చెప్పేదొకటి, బయట చేసేదొకటిగా ఉండకూడదు!

### ఏఐ.. టీచర్‌కు ప్రత్యామ్నాయం కాదు!

సమాజంలో విశిష్ట స్థానంలో ఉన్న ఉపాధ్యాయులు నాటితో పోల్చితే నేడు సమాజంలో గౌరవ మర్యాదలు తగ్గాయి. దీనికి కారణం కార్పొరేట్ శక్తులు, ప్రభుత్వాల విధానపర నిర్ణయాలు, ఉపాధ్యాయుల స్వాలాభేక్ష. వ్యాపార దృక్పథం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావం. సాంకేతికతను గురువుకు ప్రత్యామ్నాయంగా వినియోగించడం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ఏ సాంకేతిక పరిజ్ఞానం కూడా ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కాదనే విషయాన్ని మనం గమనించాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంత వరకు వాడాలో అంతే వాడితే సత్ఫలితాలు ఇస్తాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు బోధన అభ్యసన కార్యక్రమంలో భాగంగా అతిగా ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్‌పై ఆధారపడటం వల్ల వారి సృజనాత్మకత అభివృద్ధి చెందకుండా పోతుంది.

### మేమూ ఉత్తమ ఉపాధ్యాయులమే!
### టీచర్లు.. నవ భారత్ నిర్ణేతలు

అనేక మంది గురువులు సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నారు. నాడు ఉపాధ్యాయులు వారు పనిచేసే ప్రాంతంలో నివసిస్తూ ప్రజలతో మమేకం అయ్యేవారు. వారి కష్ట సుఖాల్లో భాగస్వాములై, అనేక సామాజిక ఉద్యమాలకు రూపకర్తలుగా మారారు. సామాజిక సమస్యలపై ప్రజలతో పాటు ఉపాధ్యాయులు కూడా ముందు వరుసలో ఉండి ప్రజల కోసం పోరాడేవారు. అందుకే ప్రజల్లో ఉపాధ్యాయులను గొప్ప వ్యక్తులుగా చూసేవారు. రాజకీయాలను కూడా ప్రభావితం చేసే స్థాయిలో నాటి తరం ఉపాధ్యాయులు ఉండేవారని అనడంలో అతిశయోక్తి లేదు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి ఉపాధ్యాయులలో లేవు. అందుకే వారికి ఈ పరిస్థితి వచ్చింది.

### పుస్తక పఠనాన్ని మళ్లీ ప్రోత్సహిద్దాం!
### వృత్తిని పవిత్ర కార్యంగా భావిస్తూ..

దేశంలో, భవిష్యత్ తరాలకు అవసరమయ్యే నూతన ఆవిష్కరణలు చేయడంలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం చాలా ముఖ్యమైంది. ఉపాధ్యాయుల మార్గదర్శనంలో నవభారత నిర్మాణం జరుగుతుందని, ప్రపంచ దేశాల్లో భారతదేశం అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశిద్దాం. తమ వృత్తిని పవిత్ర కార్యంగా భావించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజ సేవకులుగా, నవభారత ప్రగతిశీల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రూప శిల్పులుగా రూపొందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

# అమెరికాను సామ్రాజ్యవాదాన్ని పారదోలలేమా?

చైనాకు సాధ్యమయింది మనకు సాధ్యం కాదా?

భారత్‌లో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీనే మించిపోయింది ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం. మన దేశాభివృద్ధికి మన పాలకులు అనుసరించే ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ విధానాలను ప్రశ్నించేందుకు, ఎదిరించేందుకు అమెరికా ప్రెసిడెంట్ ఎవరు? వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన ప్రాథమిక రంగాల నుంచి పారిశ్రామిక రక్షణ రంగాల వరకు మనం చేపట్టే విధానాలను ఎప్పుడూ వ్యతిరేకించడమేనా? అమెరికా పని. ఇలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయవాదంతో మనం వలస పాలనను పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలనను కూడా పారదోలాలి.

అధ్యాపకులకు ఈ గుణాత్మక విలువలుండాలి! తరగతి గదిలో చెప్పేదొకటి, బయట చేసేదొకటిగా ఉండకూడదు!

అమెరికాలో 50 లక్షల మంది ఇండియన్ అమెరికన్లు ఆ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని తరచూ అభినందిస్తూ ఉంటారు. వీరు పెద్ద టెక్ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫైనాన్షియల్ సంస్థలను నడుపుతున్నారు. విద్యా విధాన నిర్ణయాత్మక సంస్థల్లో కీలక పదవుల్లో ఉన్నారు. అమెరికాకు మనవాళ్లు ఇంత చేస్తున్నా.. ఇండియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరు చూసి వారికి విచారం వేయడం న్యాయమే కదా!

విద్యను పంచే కాంతిప్రదాతలు..

వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా?

అమెరికా తాను ఆపాదించుకున్న ప్రపంచ పెద్దన్న పెద్దరికంతో తాను విశ్వసనీయ భాగస్వామిగా గుర్తించాలంటే అమెరికా కనుసనాల్లో ఉండాల్సిందేనా? వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా? భారతదేశపు మార్కెట్ చాలా పెద్దదని అమెరికాకు తెలుసు. అమెరికాతో మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో పోటీ పడుతున్నామని కూడా తెలుసు. మన మానవ వనరులు అమెరికా దేశాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయో తెలుసు.. మన ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, విద్యావంతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా, డాక్టర్స్‌గా ఇతర సేవా రంగాలు, అమెరికా శాస్త్ర సాంకేతిక రంగాలలో తోడ్పడుతున్నారు. మార్కెట్ రీత్యా గాని మానవ వనరుల అభివృద్ధి పరంగా గాని భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయితే పటిష్టవంతమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ నియంత్రణ లేనందున స్వయం పోషకత్వంలో చైనా లాగా మనం నిలదొక్కులేకపోతున్నాం. సామ్యవాద తరహా సమాజం నుంచి పెట్టుబడిదారి సమాజం వైపు అడుగులు వేశాం. దీనివలన ప్రపంచ పెట్టుబడిదారీ దేశాల కనుసనల్లో ముఖ్యంగా అమెరికా విధానాలకు లోబడిపోయే పరిస్థితి ఏర్పడింది.




మేమూ ఉత్తమ ఉపాధ్యాయులమే!

అమెరికాను చైనా ఎలా భయపెడుతోంది?

78 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆదేశాలను పాటించాలని ఇండియా ను బెదిరిస్తుంది. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలినియర్ల రాజ్యం వైపుగా భారత్ ఇప్పటికే పునాదులు వేసుకున్నది. ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకమైపోయింది. బడా బుర్జువా వర్గ ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను, దేశాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకో గలదా? అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికా తమ పెట్టు బడిదారులను ప్రోత్సహించి ప్రపంచ పెట్టుబడిదారులను నియంత్రించే పరిస్థితి ఉన్నది. నేడు ప్రభుత్వ పాలన పెట్టు బడిదారీ కనుసన్నల్లో కాకుండా ప్రజలను శాస్త్ర సాంకేతిక రంగాలలో మమేకం చేసి వస్తు ఉత్పత్తి చేస్తే ఎవరికీ ఏమీ మనం తీసిపోం. చైనాలో చాలామంది మంత్రులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నిష్ణాతులు కావడం వలన అక్కడ ప్రజలు పాలన ఉత్పత్తి ప్రపంచ పోటీని తట్టుకొని అగ్రరాజ్యం అమెరికాను కూడా భయపెడుతున్నది. అటువంటి ప్రభుత్వాలు మనకు ఏవి?

పుస్తక పఠనాన్ని మళ్లీ ప్రోత్సహిద్దాం!

ప్రపంచ మార్కెట్‌ను ఎదుర్కోవాలంటే?

నరేంద్ర మోడీ, నెహ్రూ మాదిరి కాకుండా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. పారిశ్రామిక విధానాలలో అడ్డంకులు లేకుండా చేస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ ఎరువులు, తదితర రంగాలు అభివృద్ధి కోసం మనం ప్రయత్నం చేయాలని 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇది నెహ్రూ విధానాల కన్నా భిన్నమైనది. స్వావలంబన దిశగా మనదేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ మార్కెట్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ప్రపంచ మార్కెట్‌ను ఎదుర్కోవడానికి ఏం చేయాలో ప్రణాళిక రూపకల్పన జరగాలి. ఇప్పుడు అగ్రరాజ్యాన్ని సవాల్ చేసే రీతిలో అభివృద్ధి మన దేశంలో జరగాలి. స్వావలంబనకు భారత్ ఇప్పుడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సామ్రాజ్యవాద పెత్తనం నుండి మన దేశం బయటపడాలి.

భారతీయ వస్తువులనే కొనాలి!

అమెరికా చేస్తున్న ఎలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయ వాదంతో మనం వలస పాలన పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలన కూడా పారదోలాలి. దేశాన్ని గ్లోబలైజేషన్ అనగా అమెరికా, యూరోప్ దేశాలపై ఆధారపడే ప్రభుత్వ విధానాల నుంచి తప్పించి స్వయం పోషకత్వ విధానాల వైపు ప్రభుత్వ విధానాలు ఉండాలి. ప్రపంచ ఆర్థిక రంగం ఎదుర్కొంటున్న ఈ సుంకాల వలయం నుంచి బయటకు రావాలంటే మన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలి. మరలా వలస పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి, స్వదేశీ వస్త్రాలైన ఖాదీ ధరించినట్లుగా ప్రస్తుతం భారతీయులు తయారు చేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని మనం గుర్తించాలి. ముందుగా మన అవసరాలు తీర్చుకోవాలి. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడకుండా చూసుకోవాలి.

## అరకొర యూరియాతో అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు




అక్షర విజేత మెంటాడ : రైతులు ఖరీఫ్ పంటకు యూరియా అందక ఒక్క బస్తా యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారు. ఆర్ బి కే కార్యాలయంలో బస్తా యూరియా కోసం బార్లు తీరిన రైతుల బాధలు చూస్తే వర్ణనాతీతం. వరి పంటకు ఈ సమయంలోనే ఎంతో కొంత యూరియా వేస్తామని తరువాత యూరియా అవసరం పెద్దగా ఉండకపోవచ్చని రైతుకు ఇచ్చే ఒక బస్తా యూరియా కోసం పోలీసుల బందోబస్తుతో పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోతున్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమో, అధికారుల వైఫల్యమో అని రైతులు ఒక్కింత ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు. ఎంతసేపు పడి కాపులు కాసిన ఒక్క బస్తా యూరియా దక్కుతుందని రైతులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్న కూటమి ప్రభుత్వం రైతుకు కనీసం బస్తా యూరియా అందించకపోవడం విడ్డూరం అని రైతులు వ్యాఖ్యానించుకుంటున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతులకు పుష్కలంగా ఎరువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అల్లిపూడి కేజీబీవీ ఎస్ ఓ రాజేశ్వరికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం...



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,కాకినాడ జిల్లా విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు 2025 పురస్కారానికి కోటనందూరు మండలం అల్లిపూడి కస్తూరిభా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ గోసాల రాజేశ్వరి ఎంపికయ్యారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలు సాధించటం, పాఠశాల ఎన్రోల్మెంట్, కేజీబీవీ లో మంచి పరిపాలన, విద్యార్థుల ప్రతిభకి షైనింగ్ స్టార్ అవార్డులు మరియు పదవతరగతి ఫలితాల్లో 17 మంది 500 మార్కులకు పైన సాధించటం, సైన్స్ ఫేర్, సైన్స్ ఎగ్జిబిషన్, చెకుముకి పరీక్షలు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి ఎన్నో అంశాలలో స్కూల్ ని ప్రగతి పథం వైపు నడిపించడంలో కృషికి గాను ఈ పురస్కారం దక్కిందని కొనియాడారు.ఈ అవార్డు ను జిల్లా కలెక్టర్ షాన్మోహన్, జాయింట్ కలెక్టర్ మనీషా, కాకినాడ రూరల్ శాసన సభ్యుడు వనమాడి వెంకటేశ్వర రావు, పెద్దాపురం శాసనసభ్యుడు చిన రాజప్ప, ఎం ఎల్ సి లు పేరాబత్తుల రాజశేఖర్, పద్మశ్రీ, డి.యి.ఒ పిల్లి రమేష్, ఎ. పి. సి వేణుగోపాల్, జి. సి. డి. ఒ ఉమామహేశ్వరి చేతులు మీదుగా అవార్డు స్వీకరించిన గోసాల రాజేశ్వరి ని కోటనందూరు ఎంఈఓ లు ఏవీఎస్ శ్రీనివాస్, వెంకటరామ శేఖర్, విద్యార్థినిల తల్లిదండ్రులు మరియు కేజీబీవీ సిబ్బంది తదితరులు అభినందించారు.

## జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత జీలుగుమిల్లి: జీలుగుమిల్లి మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఎమ్మెల్యే మొదటగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులుగా అభివర్ణించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తూ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ – "విద్య అనేది ఒక దీపంలాంటిది, ఆ దీపాన్ని వెలిగించే వాడు ఉపాధ్యాయుడు. విద్య లేకుండా సమాజం ముందుకు సాగలేదు,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అప్రతిమం" అని అన్నారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం.ఈ.వోలు శ్రీనివాస్, బుచ్చియ్య, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మణరావు, పద్ధం వెంకటకృష్ణ, జయవరపు శ్రీరామ్ మూర్తి, పిన్నమనేని మధు, కోలా మధు, పిన్నమనేని సతీష్, చామన శేఖర్, కొట్టె శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేదికపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి.

## యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్ కన్నబాబు....




అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా సూపర్ వేగంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుందని త్వరలోనే నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేలా నివాస స్థలాలు,పక్కా ఇళ్ల నిర్మాణం చేపడుతుందని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు.ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు ఇవాళ(శుక్రవారం) తేటగుంట క్యాంప్ కార్యాలయంలో పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనను కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన యనమల ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయడం వల్ల ప్రజా విశ్వాసం మరింత పెరిగిందన్నారు.మహిళా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించిన యనమల ఆమె ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పనుల్లో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలని కోరారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసి రేపటి స్థానిక ఎన్నికల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని పిలుపు నిచ్చారు.పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు తెలుగు దేశం పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని యనమల అన్నారు.

# భీమవరం సొసైటీని జిల్లాలో నంబర్ 1 గా చేయడమే లక్ష్యం

**చైర్మన్ ఎర్రమళ్ళ చిన్నారెడ్డి**
**సొసైటీ సభ్యుల బీమా కోసం**
**రెండు లక్షల సొంత నిధులు**
**రైతులు డిసిసి బ్యాంకులో అత్యధికంగా**
**డిపాజిట్లు చేయండి**
**మేనేజర్ రామ్ నారాయణ**



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో: మండల కేంద్రమైన మర్రిపాడు లో గల భీమవరం సొసైటీని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో జిల్లాలోని నెంబర్ వన్ గా చేయాలన్నదే లక్ష్యమని సొసైటీ అధ్యక్షులు ఎర్రమళ్ళ చిన్నారెడ్డి పేర్కొన్నారు గురువారం సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్లు రైతులు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు పాల్గొన్నారు భీమవరం సొసైటీ అధ్యక్షులు యరమళ్ళ చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు పంపిణీ చేసేందుకు మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు



ఖాతాదారులు ప్రతి ఏడాది 20 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందని ఎన్ డి సి సి మేనేజర్ రామ్ నారాయణ చెప్పడంతో రైతులు ఐదు సంవత్సరాలకు చెల్లించాల్సిన మొత్తం నగదును రెండు లక్షల రూపాయలు సొంత నిధులు చెల్లిస్తానని ఈ సందర్భంగా చిన్నారెడ్డి సమావేశంలో ప్రకటించారు దీంతో తన ఔదార్యాన్ని చాటుకున్నారు అనంతరం చిన్నారెడ్డి ఏఎంసీ చైర్మన్ మరియు పలువురిని శాలువతో సన్మానించారు. అనంతరం ఆత్మకూరు డి డి సి బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ సొసైటీ లో ఉండే ఖాతాదారులు సొసైటీ తరఫున డిపాజిట్లు కడితే ఐదు శాతం రాయితీ సొసైటీ కి వస్తుందని ఆయన తెలిపారు సైబర్ నేరగాళ్ల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సొసైటీ తరఫున మాగాణి ఎకరాకు మూడు లక్షలు మెట్టకు ఎకరాకు రెండు లక్షల వంతున రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పావులూరి వెంకట్రారామయ్య చౌదరి మాట్లాడుతూ భీమవరం సొసైటీ రైతులకు ఉపయోగపడేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు అలాగే సన్న కారు చిన్న కారు మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు రుణాలు మంజూరులో సబ్సిడీ ఇచ్చే విధంగా చూడాలని ఈ విషయాన్ని చైర్మన్ ప్రభుత్వం మరియు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన తెలియజేశారు అనంతరం ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది పొగాకు రైతులకు డిసిపల్లి బోర్డు అధికారులు ఎరువులు పంపిణీ చేసేవారని ఈ ఏడాది నుంచి వారు పంపిణీ చేయడం నిలిపివేసినట్లు ఆయన తెలిపారు దీంతో పొగాకు రైతులకు సరిపడా ఎరువులు అన్ని సొసైటీ ద్వారా అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్ టిడిపి మండల ఉపాధ్యక్షుడు శేషం హజరత్ బాబు యాదవ్ శాఖమూరి నారాయణ భూమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి ఎలగాల వెంకటేశ్వర్లు యాదవ్ టిడిపి బీసీ సెల్ మండల కన్వీనర్ గుర్రం నాగేశ్వరరావు యాదవ్ ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి మందా జనార్దన్ రెడ్డి గంగినేని శ్రీనివాసులు నాయుడు అంబటి కాటిరెడ్డి కొప్పోలు వెంకటేశ్వర్లు నాయుడు బోడె రమణారెడ్డి తలపనేని శ్రీనివాసులు నాయుడు రామ్మోహన్ కోడూరు బ్రహ్మయ్య దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి బిజెపి నాయకులు కంది మల్లికార్జున రెడ్డి భోగాల మురళి రెడ్డి ఆత్మకూరు డిసిసి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు ఎస్ వెంకట కృష్ణయ్య కే మల్లికార్జునరావు సొసైటీ సీఈవో మల్లికార్జున్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యలు పై స్పందించిన...

**మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త**
**దొంతి రెడ్డి వేమారెడ్డి...**
**ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు..**



అక్షర విజేత మంగళగిరి: రాష్ట్రంలో రైతులు యూరియా లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చెప్పారు రాష్ట్రంలో యూరియా కొరత లేదంటూ కూటమి ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవం కాదని వారన్నారు మంగళగిరి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు నియోజకవర్గం సమన్వయ కర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 9వ తేదీన ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అంద చేయనున్నట్లు చెప్పారు అకాల వర్షాలతో మిర్చి మామిడి పసుపు పంటలకు సరైన ధర లేక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఇలాంటి సమయంలో యూరియా కొరత వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్లపై బైఠాయించడం సరికాదు అన్నారు యూరియా కొరత లేదంటూ కూటమి ప్రభుత్వం చెబుతున్న కల్లబొల్లి మాటలు చెబుతూ రాజకీయం చేయటం సరికాదని వారన్నారు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, వైఎస్ఆర్సిపి పట్టణ మండల అధ్యక్షులు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## నేటి తరానికి గురువులను దైవంతో సమానంగా పూజించాలని తల్లిదండ్రులు పిల్లలకి తెలియ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు....!

**మంగళగిరి నియోజకవర్గ దొంతి రెడ్డి వేమారెడ్డి...!**
**ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు...!**
**మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు...!**



అక్షర విజేత మంగళగిరి: దేశం అభివృద్ధి చెందాలన్న విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞానాన్ని వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల అవసరం ఈ దేశానికి ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తెలియజేశారు నేటి తరానికి గురువులను దైవంతో సమానంగా పూజించాలని తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు మంగళగిరి బైపాస్ రోడ్ లోని వైయస్సార్సీపి నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు గురుపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు నియోజకవర్గం సమన్వయకర్త వేమారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం. ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు, దేశ అభివృద్ధి తో పాటు విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు ఉన్నతమైన శిఖరాలకు చేరేందుకు ఉపాధ్యాయులశ్రమ ఎంతో ఉంటుందని అన్నారు, తన వద్ద చదువుకొని ఉన్నతమైన శిఖరాలకు చేరుకున్న విద్యార్థులను చూసి ముందుగా గర్వపడేది గురువేనని అన్నారు గురువుగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందిస్తూ సమాజంలో అనేక సేవలు చేస్తూనే రాష్ట్రపతి స్థాయికి చేరుకొని దేశానికి సేవలో అందించిన మహనీయులని కొనియాడారు ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, వైఎస్ఆర్సిపి పట్టణ మండల అధ్యక్షులు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకర స్పేసేస్ అండ్ స్ట్రక్చర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన జయభేరి కన్స్ట్రక్షన్ చైర్మన్ నటులు నిర్మాత టిడిపి సీనియర్ నేత మురళీమోహన్




అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి : సీఎం చంద్రబాబు ద్వారానే అమరావతి రాజధాని అభివృద్ధి రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలని, అమరావతి రాజధాని నీ కూటమి ప్రభుత్వం ప్రపంచ నగరాలకు పోటీగా తీర్చి దిద్దుతుందని జయభేరి కన్స్ట్రక్షన్ ప్రముఖ నటులు, నిర్మాత సీనియర్ టీడీపీ నేత మురళీమోహన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతి అభివృద్ధిని అడ్డుకుందని ఆయన విమర్శించారు. భూమి మీద పెట్టుబడి పెట్టిన వారెవరు నష్టపోరని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మంచి రోజులు వచ్చాయని ఆయన అభిప్రాయపడరు విజయవాడ గురునానక్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకర స్పేసెస్ అండ్ స్ట్రక్చర్ కార్యాలయాన్ని జయభేరి కన్స్ట్రక్షన్ అధినేత,నటులు, నిర్మాత మురళీ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న శ్రీకర సంస్థ విజయవాడలో కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇటువంటి సంస్థలు వెంచర్లు వేయడం వినియోగదారులకు శుభపరిణామమని మురళీ మోహన్ అన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో లాభాలు తప్ప నష్టాలు ఉండవని ఇందుకు తానే ఒక ఉదాహరణ అన్నారు. సినీ నటులు శోభన్ బాబు ఇచ్చిన సలహాతో తాను భూమిపై పెట్టుబడులు పెట్టడం ప్రారంభించామని, మంచి లాభాలు కూడా ఆర్జించానని తెలిపారు. శ్రీకర స్పేస్ అండ్ స్ట్రక్చర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దేవినేని సుధీర్ మాట్లాడుతూ తమ కార్యాలయాన్ని మురళీమోహన్ ప్రారంభించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తాను అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు. తాను ఇప్పటివరకు ఐదు ప్రాజెక్టులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలియజేశారు. తమ సంస్థ అన్ని రకాల అనుమతులతో వెంచర్లు వేస్తామని వినియోగదారుల నమ్మకమే తమకు శ్రీరామరక్ష అని అన్నారు. ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, విల్లాస్ సి ఆర్ డి ఏ పరిధిలో ఏర్పాటు చేస్తున్నామని కంచికచర్ల లో 30 ఎకరాలతో నవంబర్లో మరో వెంచర్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బుల్లితెర యాంకర్ వర్ష మాట్లాడుతూ తన తల్లితండ్రుల మాట వినకుండా విలాస వస్తువులకు తాను ఖర్చు చేశానని, అదే సమయంలో తన కుటుంబ సభ్యులు భూమిపై పెట్టుబడులు పెట్టారని ప్రస్తుతం అది రెండింతలై మంచి లాభాలు వచ్చాయని అన్నారు. శ్రీకర లాంటి సంస్థలు పెట్టుబడులు పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,కార్పొరేటర్ దేవినేని అపర్ణ, సంస్థ సి ఈ వో వై. శ్రీనివాసరావు, కార్యాలయ ఇంచార్జ్ అరుణ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గ ఎన్నికైన మునుస్వామినిసన్మానించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నేతలు

అక్షరవిజేత ,రామకుప్పం: మండల పరిధిలోని బల్లపంచాయితీ చెందిన టీ మునిస్వామి రాష్ట్ర గ్రంథాలయం సంస్థ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు చాలా సంతోషంఅని ఎమ్మార్పీస్ ఎం.ఎస్.పి నేతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ పి వెంకటేష్ మరియు ఎంఎస్పి మండల ఇంచార్జ్ గోవింద మాదిగ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి విధేయుడుగా అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించిన ఆయనను పంచాయతీ సర్పంచ్ గా ఎంపీటీసీగా జడ్పిటిసిగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొనిసాగాడు అనంతరం ఆయన చేసిన సేవలు పార్టీ అధిష్టానం గుర్తించి అతనికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గా ఎన్నిక కావడం పట్ల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుసంద సంఘాలు హర్షం వ్యక్తం చేశారు ఆయనను గజమాలశాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇన్ రాఘవేంద్ర మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు పిడిఆర్ జయప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయ్ మాదిగ, ఎమ్మార్పీస్ మండల యువసేన అధ్యక్షుడు ఎన్ని పలని మాదిగ, మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) నిబంధనలో ఉల్లంఘించి అక్రమంగా బాణా సంచాను నిలువ ఉంచితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి దుకాణదారులను హెచ్చరించారు. ఉల్లి రైతుల సమస్యలను తెలిసిన నిమిత్తం తాడేపల్లిగూడెం వచ్చిన జాయింట్ కలెక్టర్ 32వ వార్డులో ఉన్న ఎల్ ఈ -5, క్రాకర్స్ (మందు గుండు సామాన్లు) షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపు నిర్వాహకులను పలు ప్రశ్నలను అడిగారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపు, లైసెన్స్ ఉన్నదా లేదా, నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ బాగున్నాయా, కండిషన్ ప్రకారం ఉన్నాయో లేవా అని పరిశీలించారు. ప్రభుత్వ లైసెన్సు లేకుండా మందు గుండు సామాగ్రి షాపులను నిర్వహించిన తయారు చేసిన నిల్వ మందులు విక్రయించిన సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో తాహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ ఉన్నారు.

# పుష్కలంగా ఎరువులు ఆందోళన వద్దు

### రైతులకు జాయింట్ కలెక్టర్ భరోసా



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు) : జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పత్తిపాడు లో ఉన్న మార్క్ఫెడ్ యూరియా గొడవలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు వారికి దగ్గరలో గల పిఏసిఎస్ సొసైటీలలో.అందుబాటులో ఉంచామన్నారు. అదేవిధంగా విధంగా రైతులు తమకు సమీపంలో ఉన్న సొసైటీలు రైతు సేవా సేవ కేంద్రాల నుండి కూడా ఎరువులు పొందేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంఏఓ సిహెచ్. రవికుమార్,వీఆర్వో భువన పాల్గొన్నారు.

# కర్నూలు ఉల్లి రైతులను ఆదుకోవాలి

### వ్యాపారస్తులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): కర్నూలుకు చెందిన ఉల్లి రైతులు నష్టపోకుండా హోల్సేల్ వ్యాపారులు ముందుకు వచ్చి సాధ్యమైనంత వరకు మంచి ధరకు ఉల్లిని కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి వ్యాపారస్తులను కోరారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్లో శుక్రవారం సందర్శించి కర్నూల్ నుంచి వచ్చిన ఉల్లిపాయలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ధరల గురించి రైతులను వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపాయల ఆక్షన్ విధానా న్ని స్వయంగా పరిశీలించి క్వింటాలకు 1,310 రూపాయలు ధర పలకడం అభినందనీయం అన్నారు. ఆయన వెంట ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా మార్కెట్ యార్డ్ ఏడి ఎం సునీల్ కుమార్, తాహసిల్దార్ ఎం సునీల్ కుమార్, రైతులు హోల్సేల్ వ్యాపారస్తులు ఉన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత శ్రీకాకుళం జిల్లా : ఆమదాలవలసలో గల స్థానిక న్యూ ఇమాన్యుల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమదాలవలస మండల విద్యాధికారి రాజు ని మండల సర్వేర్ బొడ్డేపల్లి గోపి సన్మానించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకి ఒక లక్ష్యం పెట్టుకుని ముందస్తు అడుగులు వేయాలని. గురువుల్ని గుర్తించి సన్మానించడం చాలా సంతోషకరమని.ఎవరు ఎంత ఎత్తుకు ఎదిగినా వాటికి మూలాలు గురువులు మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేరు బొడ్డేపల్లి గోపి , ఇమాన్యుల్ కంప్యూటర్ సెంటర్ డైరెక్టర్ పొన్నాడ విజయకృష్ణ, అఖిల రైల్వే సిబ్బంది తిరుపతి రాజు , అసిరినాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాన్ని గొప్పగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు మాత్రమే ఎమ్మెల్యే కూన రవికుమార్





అక్షర విజేత శ్రీకాకుళం జిల్లా : ఆముదాలవలస నియోజకవర్గంలోని ఆమదాలవలస మండలంలోని దూసి పేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆముదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర వహిస్తారని మన జీవితాలకు గొప్ప పునాది విద్యార్థి దశ నుండి నిర్మించేది ఉపాధ్యాయులు మాత్రమే అని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా చేసుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో కూటమి ముఖ్య నాయకులు నూక రాజు తమ్మినేని అప్పలనాయుడు దుప్పల గణపతి తమ్మినేని చంటి బుడుమురు సీతారాం తిర్లంగి శ్రీనివాస రావు మరియు జెడ్ పి స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్న ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం.

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాధితులకు హామీ.



అక్షర విజేత / బుట్టాయిగూడెం: పోలవరం మండలం పోలవరంలో తన స్వగృహం నందు ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నియోజకవర్గం లోని వివిధ ప్రదేశాలలో ఒక్కోచోట గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి మండలంలో కూడా రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి 34 లక్షల విలువచేసే ఇన్నోవా కారు విరాళంగా అందజేసిన

### మంత్రాలయం ఎస్బిఐ బ్రాంచ్ సిబ్బంది





అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి దాదాపు 34 లక్షలు విలువ చేసే ఇన్నోవా క్రిష్టా వాహనం ను విరాళంగా అందజేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం రాజేష్ కుమార్ పాటిల్, జీఎం అశోక్ కుమార్ సుమన్, డీజీఎం హేమ, ఆర్ఎం శ్రీనివాసులు, బీఎం రాజశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ రామచంద్ర నాయక్ మరియు సిబ్బంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందజేసిన కారుకు పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు, కారును ప్రారంభించారు అనంతరం ఎస్బిఐ సేవలను గురించి పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారు కొనియాడారు.

# ఇస్లాం ధర్మశాస్త్రంలో ఈద్ మిలాదున్నబీ అనే పండుగే లేదు

### రంజాన్, బక్రీద్ మాత్రమే ఇస్లాం పండుగలు

### -జనాబ్ షేక్ షరీఫ్ మదనీ



అక్షర విజేత మంగళగిరి: ఇస్లాం ధర్మ శాస్త్రంలో ఈద్ మిలాదున్నబీ అనే పండుగే లేదని, రంజాన్, బక్రీద్ మాత్రమే ఇస్లాం పండుగలు అని ఫజీలతు షేక్ షరీఫ్ మదని హాపిజహుల్లాహ్ అన్నారు. విజయవాడ బ్యాంక్ సెంటర్ మస్జిదె సుమయ్య (ర అన్ హ) లో శుక్రవారం ఆయన జుమా ఖుత్బా చేశారు. అల్లాహ్ తో పాటు షిర్క్ (బహు దైవారాధన) చేయడం ఎంత పాపమో మొహమ్మద్ (స.అ.సం) సున్నత్ కు వ్యతిరేకంగా బిదాత్ ( కొత్త ఆచారాలు) చేయడం కూడా అంతే పాపం అవుతుందన్నారు. అల్లాహ్ తో పాటు నమ్మకం తావీజులపై పెట్టు కోవడం ఎంత పాపమో ప్రవక్త (స.అ.సం) సున్నత్ కు వ్యతిరేకంగా బిదాత్ పనులు చేయడం అంతే పాపం అన్నారు. ఎవరైతే ఇస్లాం ధర్మ శాస్త్రంలో నూతన పోకడలు, నూతన పద్ధతులను తీసుకువస్తారో వారు నరకానికి వెళ్తారన్నారు. ప్రతి మార్గభ్రష్టత్వం నరకానికి తీసుకు వెళుతుందని ఖురాన్ లో అల్లాహ్ స్పష్టంగా తెలియజేశాడన్నారు. ఇస్లాం మూల స్తంభాలు ఐదు ఉన్నాయని వాటిలో 1) సాక్ష్యం పలకడం 2) నమాజ్, 3)జకాత్, 4) రంజాన్ ఉపవాసాలు పాటించడం,5) హజ్ యాత్ర చేయడం. ఈ మాన్ (విశ్వాసం)లో ఆరు మూల స్తంభాలు ఉన్నాయని, వాటిలో 1) అల్లాహ్ పై విశ్వాసం, 2) దైవ ప్రవక్తలపై విశ్వాసం, 3) దైవదూతలపై విశ్వాసం 4) దైవ గ్రంథాలపై విశ్వాసం, 5) విధి వ్రాత పై విశ్వాసం, 6) అంతిమ దినం పై విశ్వాసం. మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం) తో ప్రవక్తల దైవ దౌత్యం పరి సమాప్తమైందని, ఆయన తరువాత మరొక ప్రవక్త వచ్చారని నమ్మితే అటువంటి వ్యక్తులు కుఫ్ర్ లోకి వెళ్లి నట్లేనన్నారు. ముస్లింలు కొందరు ఒక లక్షా 24వేల మంది ప్రవక్తలు వచ్చారని చెబుతుంటారని, అయితే ప్రవక్తలు ఎంతమంది వచ్చారో అల్లాహ్ కు మాత్రమే తెలుసునన్నారు. ప్రతి ఒక్క ప్రవక్త ప్రత్యేక సమాజం కోసం పంపబడ్డారని, కానీ మొహమ్మద్ (స.అ.సం) సకల లోకవాసులకు కారుణ్యంగా చేసి పంపబడ్డారన్నారు. సర్వ మానవులకు ప్రవక్త అన్నారు. ఈద్ మిలాదున్నబీ పేరుతో రోడ్ల పై డీజే శబ్దాలతో కొందరు ముస్లింలు ర్యాలీలు చేస్తున్నారన్నారు. ప్రవక్త (స.అ.సం)పై ప్రేమ అంటే సంవత్సరానికి ఒకసారి జెండాలు పట్టుకుని డీజే శబ్దాలతో రోడ్లపై ఊగిపోవడం కాదని, ప్రవక్త (స.అ.సం) జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు. ప్రవక్త (స.అ.సం) తరువాత ఇస్లామియా రాజ్యానికి రెండున్నర సంవత్సరాలు ఖలీఫా గా బాధ్యతలు నిర్వర్తించిన అబూబకర్ రజి అన్హు, పదిన్నర సంవత్సరాలు ఖలీఫాగా బాధ్యతలు నిర్వర్తించిన ఉమర్, 12 సంవత్సరాలు ఖలీఫా గా బాధ్యతలు నిర్వర్తించిన ఉస్మాన్, ఐదేళ్లు ఖలీఫాగా బాధ్యతలు నిర్వర్తించిన అలీ హయాంలో ఈద్ మిలాదున్నబీ చేయలేదని గుర్తు చేశారు. ఈద్ మిలాదున్నబీ ఒక బిదాత్ అని, సంవత్సరంలో ఒకరోజు ప్రవక్త పై ప్రేమ చూపించేవారు ముస్లిం లు కారని, 365 రోజులు ప్రవక్త సున్నత్ పై ఆచరిస్తూ ప్రజలకు ఇస్లాం గురించి తెలియజేసే వారే అసలైన ముస్లిం( దైవ విశ్వాసులు) అన్నారు.మీ సంతానం కంటే, మీ అన్నదమ్ముల కంటే, మీ తాత తల్లిదండ్రుల కంటే, మీ భార్యలకంటే, మీరు ఎంతగానో ప్రేమించే భవనాల కంటే అల్లాహ్ ను, ప్రవక్త (స.అ.సం) ను ప్రేమించనంత వరకూ ముస్లిం కాలేడన్నారు. కొందరు ముస్లింలు ప్రవక్త (స.అ.సం) పై ప్రేమ మితిమీరి పోయారని, ప్రవక్త (స.అ.సం) చనిపోలేదని కొందరు, ప్రవక్త నూర్ (కాంతి) అని కొందరు, ప్రవక్త (స.అ.సం) కు అఘోచర జ్ఞానం ఉందని మరికొందరు ముస్లింలు భావించడం తప్పుడు విశ్వాసం అన్నారు. దైవ ప్రవక్త (స.అ.సం) మనిషి అని, మానవులలో అత్యున్నత స్థాయికి చేరుకున్న గొప్ప వ్యక్తి అనే విషయం పూర్తి ముస్లిం సమాజం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రవక్త (స.అ.సం) అల్లాహ్ ను చూశారని చాలామంది ముస్లిం లు అంటూ ఉంటారని, అయితే ప్రవక్త (స.అ.సం) అల్లాహ్ ను చూడలేదన్నారు. మేరాజ్ యాత్ర కు వెళ్లినప్పుడు అల్లాహ్ -ప్రవక్త (స.అ.సం) మధ్య తేదీప్యమైన అడ్డు తెర (హిజాబ్) ఉందనే విషయాన్ని ముస్లింలు తెలుసుకోవాలన్నారు. మూడు విషయాల్లో అల్లాహ్ కు, మనకు వసీలా గా పెట్టుకోవచ్చునన్నారు. అల్లాహ్ యొక్క పేర్లతో, 2) అల్లాహ్ ను ఇష్టపెట్ట దానికి పుణ్యకార్యం ఏదైనా చేసిన సందర్భంలో, 3) పుణ్య పురుషుల వద్దకు వెళ్లి మా గురించి అల్లాహ్ తో దుఆ (ప్రార్థన) చేయాలని అడగవచ్చునన్నారు. అయితే సమాధుల వద్దకు వెళ్లి అడగరాదని, ఎప్పుడు లేపబడతారో వారికే తెలియదన్నారు.

# ఘనంగా అంబేద్కర్ భవన నిర్మాణ మరియు దళిత బహుజన జేఏసీ కమిటీ ఎన్నిక



అక్షర విజేత ఎమ్మిగనూరు : నిన్నటి రోజున దళిత సంఘ నాయకులు మల్లికార్జున హోటల్ నందు బాబా సాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ మరియు దళిత బహుజన జేఏసీ ఎన్నికకు పిలుపుమేరకు ఈరోజు ఎమ్మిగనూరు పట్టణం మల్లిఖార్జున హోటల్ నందు వివిధ దళిత ప్రజా సంఘ నాయకులు సమావేశమై ఘనంగా అంబేద్కర్ భవన నిర్మాణ మరియు దళిత బహుజన జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కమిటీ చైర్మన్ గడ్డం నాగేంద్ర, వైస్ చైర్మన్ సుమాల చార్లెస్, ప్రధాన కార్యదర్శిగ మద్దెల సిద్ధరాముడు, కమిటీ కన్వీనర్ మాల నరసప్ప, సోషల్ మీడియా కన్వీనర్ ప్రసన్న మరియు కమిటీ అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పట్టణం లోని ఎద్దుల మార్కెట్ సమీపంలో సర్వేనెంబర్స్ 251/1, 251/3 లో విస్తీర్ణం 1.60 ఎకరముల స్థలాన్ని కేటాయించడం జరిగింది, కేటాయించి నేటికి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న భవన నిర్మాణం ఇంతవరకు జరగకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు ప్రతి సంవత్సరం దళిత సంక్షేమానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వేల కోట్ల నిధులు మంజూరు చేశామని లెక్కలు చూపుతున్నారు గాని అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు, ఖచ్చితంగా యువ జెఏసి రాబోయే రోజుల్లో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎమ్మిగనూరు పట్టణంలో నెలకొన్న అంబేద్కర్ భవన నిర్మాణ సమస్యను లేవనెత్తి వేలాది ఎస్సీ ప్రజలను సమీకృతం చేసి, ఉద్యమ పోరాటాలు చేసి, భవన నిర్మాణానికి బడ్జెట్ కేటాయించే విధంగా పోరాటం చేస్తామని అందుకు ప్రతి ఒక్క దళిత బహుజన సంఘ నాయకులు ప్రజలు మాకు సహకరించాలని కోరారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన జేఏసీ రాబోయే రోజుల్లో రాష్ట్ర, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, దళిత బహుజన సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు సామేలు, మాల మానాడు ఎమ్మిగనూరు ఇన్చార్జి గడ్డం హుసేని, ఎమ్మిగనూరు బీఎస్పీ నాయకులు ఆంధ్రి బంగారప్ప, మైనారిటీ నాయకులు షబ్బీర్ భాష, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు దేవపుత్ర, మల్ల యోధుల మాల మహానాడు నాయకులు లక్ష్మన్న, తాళ్లపల్లి మాల మహానాడు వర్గం శివ, బిఎస్-ఎస్ నాయకులు రవిచంద్ర , ఎమ్మార్పీఎస్ నాయకులు జాలవడి భీమన్న, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతో ప్రజలు సంతృప్తి చెందేలా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు

### రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాము

### రాష్ట్రంలో పాటు, నూజివీడు నియోజక వర్గానికి పెద్ద పాలేరుగా పనిచేస్తాను

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





అక్షరవిజేత., నూజివీడు : నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పౌరసరఫరాలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైసు కార్డులు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని, స్మార్ట్ రైసు కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఒక కిలో బియ్యం 35 రూపాయలకు కొనుగోలు చేసి నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సుమారు 14 లక్షలు కోట్ల అప్పుల చేసి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఇటువంటి పరిస్థితిలో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా, , మంచి పరిపాలన దక్షత కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సామాజిక పింఛన్లు రూ 4 వేలు, దివ్యాంగులు పెన్షను రూ 6 వేలు పెంచి అందించడంతో పాటు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేలు, మంచానికే పరిమిత మైన వారికి రూ15 వేలు పెన్షన్లను అందించడం మన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు, ఎక్కువ మందికి అందించడం లేదన్నారు. అన్న క్యాంటీన్లలో రూ 5 రూపాయిలకే భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతాంగానికి ఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రైతులకు రూ 7 వేలు అందచేశామని అన్నారు. పిల్లలు బాగా చదువు కుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ 15 వేలు తల్లికి వందనం పేరిట జమచేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో మంచి స్పందన వచ్చిందని అన్నారు. ప్రతి మహిళలు పూర్తిగా సద్వినియోగం చేసు కుంటున్నారని, రాష్ట్రంలో దేవాలయాల్లో బాగా రద్దీ పెరిగిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చెపుతున్నారని తెలిపారు. మత్స్యకారులకు రూ 20 వేలు అందజేశామని, దీపం పథకం-2 ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. నేడు స్మార్ట్ రేషను కార్డులు పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషను పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, వారు కూడా లబ్ధిదారులకు గౌరవ, మర్యాదలతో రేషను సక్రమంగా అందించాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాలు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) స్థానిక హౌసింగ్ బోర్డు లోని శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తొమ్మిది రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షాలతో విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.తొమ్మిది రోజులు పూర్తవుతున్న సందర్భంగా స్వామివారికి వీడ్కోలు పలుకుతూ పుష్పాలంకరణ తో విద్యార్థులు కొలహలాల మధ్య తీన్మార్ సందడితో పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా మారిపోయింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏజీఎం పార్థసారధి గారు, ఆర్. ఐ ఉదయ భాస్కర్, కోఆర్డినేటర్ రామారావు,అకాడమిక్ డీన్ మూర్తి ఏవో గంగరాజు, ప్రైమరీ ఇంచార్జ్ రజిని, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి లలిత సమక్షంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. చిన్నారుల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# అభివృద్ధికి సహకరించండి

### దేశం పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి



అక్షరవిజేత ,రామకుప్ప: మండల కేంద్రమైన రామకుప్పం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు స్థానికులు సహకరించాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి కోరారు రామకుప్పంలో స్థానికుల సమావేశం నందు ఆయన మాట్లాడుతూ రామ్ కుప్పం ప్రధాన రహదారి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు త్వరలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు ఇందులో భాగంగా మండల కేంద్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు ఇందులో భాగంగా మొదట రోడ్డు ఆక్రమణ తొలగించి అభివృద్ధి పనులకు శ్రీకారం చూస్తున్నట్లు చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న రామకుప్పం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు ముఖ్యంగా అభివృద్ధికి సహకారం అందించాలి కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి గుర్రప్ప పట్టణ నారాయణ చలపతి చిన్న కృష్ణ అలివేలు మంగమ్మ జి రామకృష్ణ సురేష్ కామరాజు నాయక్ నాగభూషణ్ బిజెపి నేత రాజసింహ తదితరులు పాల్గొన్నారు

# అసత్య ఆరోపణలు చేయడం వైకాపా నైజం...

# మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు



అక్షరవిజేత, రామకుప్పం: అసత్యాలను మాట్లాడడం ఉన్నది లేనట్లు చూపించడం వైకాపా పార్టీ నైజం అంటూ మాజీ ఎమ్మెల్సీ గౌను వారి శ్రీనివాసులు పేర్కొన్నారు శుక్రవారం రామ్ కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం నందు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కృష్ణా జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పానికి తీసుకొస్తే సాంకేతిక లోపం వల్ల కాలువలు నీటిమట్టం తగ్గేసరికి అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు గతంలో ఇలాంటి ఆరోపణలు చేయడం వైకాపా నేత చంద్రమౌళి నేతృత్వంలో జరిగిందన్నారు అప్పట్లో అనవసర కేసులు బనాయించి అమాయకులను జైలుకు పంపించిన ఘనత వారిది అన్నారు ప్రస్తుతం రైతుల సంక్షేమం కోసం వచ్చిన నీటిని రైతులు వినియోగించుకునే విధంగా చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కన పట్టిస్తే చట్టం దాని పని చేసుకుని పోతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి,మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, నేతలు చిన్న కృష్ణ, చలపతి, పట్రా నారాయణ, రామ్మూర్తి, జయశంకర్ ,విశ్వనాథ్, జె ఈ, నాగభూషణ్,వెంకటరమణ, సతీష్, మనోహర్,రఘు, కామ్రాజ్ నాయక్, గజేంద్ర,విజయ్,వెంకటాచలం, మనీష్ ,మహేంద్రా నాయుడు,పట్రా సత్తి,అల్లి శీన,బాలు, ఆదిల్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కంపెనీ షేర్లు కొంటే లాభం? రెండు కంపెనీల అమ్మకాలు, ఫ్యూచర్ ప్లాన్స్ ఇవే




భారతదేశం ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది, 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈవీ రంగంలో ఓలా, అథర్ ఎనర్జీ కంపెనీల పోటీ తీవ్రంగా ఉంది. ఈ రెండు కంపెనీల వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక పనితీరు, మార్కెట్ వాటా, భవిష్యత్తు అవకాశాలను ఈ వ్యాసం విశ్లేషిస్తుంది. భారతదేశ ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది. కేవలం %ఫీ%25లోనే 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (%జు2ఔ%) కూడా దానిలో తమను తాము స్థాపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విభాగం ప్రారంభ దశలో ఉంది. కానీ దాని వేగం విపరీతంగా పెరుగుతోంది. రేసులో ముందుకు సాగడానికి వంటి ప్రముఖ ఈవీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. మరి ఈ కంపెనీల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆలోచిస్తుంటే.. ఇద్దరిలో ఎవరి వృద్ధి ప్రణాళిక బలంగా ఉంది, ఎవరు మంచి రాబడిని ఇవ్వగలరు అనే విషయాలను తెలుసుకోండి..ఓఎల్ఏఓలా ఎలక్ట్రిక్ 2017లో ప్రారంభమైంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ సెల్ ఉత్పత్తి, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను తయారు చేస్తుంది. భారత్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యం. అందువల్ల కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల కోసం పూర్తి పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. కంపెనీ నిలువు ఏకీకరణ వ్యూహాన్ని అవలంభించింది, అంటే ఇది తయారీ నుండి కస్టమర్ డెలివరీ వరకు ప్రతిదీ నియంత్రిస్తుంది.కంపెనీ ప్రత్యేకతఓలా 4,000 కంటే ఎక్కువ టచ్‌పాయింట్లు, 3,200 కంపెనీ స్టోర్‌లతో డైరెక్ట్-టు-కస్టమర్ మోడల్‌ను అనుసరిస్తోంది. దీని ప్రధాన ఆదాయ వనరు ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాలు, కానీ కంపెనీ %వీశీజమూ%ం సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌లు (70 శాతం వ్యాప్తి, త్వరలో 80-85 శాతం ఉంటుందని అంచనా), విడిభాగాలు, ఉపకరణాలు, సేవలు, %ూూ×% పథకం కింద ప్రభుత్వ ప్రోత్సాహకాల నుండి కూడా సంపాదిస్తోంది.వృద్ధి ప్రణాళికఈక్విటీ మాస్టర్స్ నివేదిక ప్రకారం.. ఓలా 26 లో 3.25-3.75 లక్షల వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో కొత్త రోడ్‌స్టర్ మోటార్‌సైకిల్ సిరీస్ 15-20 శాతం దోహదపడుతుంది. కంపెనీ స్కూటర్లను దాటి ముందుకు సాగుతోంది, గిగ్, గిగ్ం, %%, త్రీ-వీలర్ ప్లాట్‌ఫామ్‌లపై పనిచేస్తోంది. సర్వీస్ టర్న్‌రౌండ్ సమయాన్ని 1 రోజుకు తీసుకురావడం, ఆటో విభాగంలో సానుకూల %జుదీ×ుణూ%ని సాధించడం లక్ష్యం. కంపెనీ టైర్-2, టైర్-3 నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తోంది.అథర్ ఎనర్జీ లిమిటెడ్ఇక ఏథర్ ఎనర్జీ గురించి మాట్లాడుకుంటే.. 2013లో ఈ కంపెనీని స్థాపించారు. ఇది స్మార్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్లు, బ్యాటరీ ప్యాక్‌లు, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఏథర్ ??గ్రిడ్), సాఫ్ట్‌వేర్‌లను డిజైన్ చేస్తుంది. అభివృద్ధి చేస్తుంది, ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ బ్యాటరీ ప్యాక్‌లు, ఏథర్‌స్టాక్ సాఫ్ట్‌వేర్‌లను స్వయంగా డిజైన్ చేస్తుంది, కానీ తయారీని అవుట్‌సోర్సింగ్ చేయడం ద్వారా మూలధన ఖర్చులను తక్కువగా ఉంచుతుంది.కంపెనీ బలంఏథర్ ఎనర్జీ ఆదాయంలో 90 శాతం ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాల నుండి (ప్రీమియం 450 సిరీస్, కుటుంబ-ఆధారిత రిజ్టా) వస్తుంది, అయితే 10 శాతం అధిక-మార్జిన్ ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌ల నుండి వస్తుంది. ఏప్రిల్ 2024లో ప్రారంభించబడిన రిజ్టా, నెలవారీ అమ్మకాలలో 60 శాతం వాటాను కలిగి ఉంది, దీనితో ఏథర్ జాతీయంగా నాల్గవ స్థానంలో, దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇది సబ్‌స్క్రిప్షన్ ప్యాక్‌లలో ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్‌లు, రియల్-టైమ్ డయాగ్నస్టిక్స్, మొబైల్ ఇంటిగ్రేషన్‌ను అందించే %ూస్త్రవతీూఖఎ% సాఫ్ట్‌వేర్‌ను కలిగి ఉంది. ఇది మూలధన-సమర్థవంతమైన నమూనాపై పనిచేస్తుంది, ఇది అవుట్‌సోర్సింగ్ కారణంగా ఖర్చులను తగ్గిస్తుంది.వృద్ధి ప్రణాళిక మార్చి 2027 నాటికి ఛత్రపతి శంభాజీనగర్‌లోని దాని తయారీ యూనిట్‌ను సంవత్సరానికి 5 లక్షల యూనిట్లకు (1 మిలియన్‌కు విస్తరించవచ్చు) విస్తరిస్తుంది. ఇది %ూూ% నిధుల నుండి రూ.750 కోట్లను %=డణ%లో పెట్టుబడి పెడుతుంది, దీనిలో 731 మంది ఉద్యోగులు (కార్మిక శక్తిలో 46 శాతం) పని చేస్తారు. దీనితో పాటు ఇది %జూ% ప్లాట్‌ఫామ్ (సరసమైన మోడల్‌లు), జెనిత్ ప్లాట్‌ఫామ్ (మోటార్ సైకిళ్లు)పై పనిచేస్తోంది. ఈ కంపెనీ భారత్, నేపాల్, శ్రీలంక అంతటా విస్తరించి ఉన్న 265 అనుభవ కేంద్రాల నుండి 375 కు విస్తరిస్తోంది. ఏథర్ గ్రిడ్ తన ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది, ఇప్పటివరకు 314 నగరాల్లో 3,562 టచ్‌పాయింట్‌లకు చేరుకుంది.ఆర్థిక ట్రాక్‌లో ఎవరు ముందున్నారు?ఓలా ఎలక్ట్రిక్: %ూ%1 స్కూటర్ డెలివరీలు పెరగడం వల్ల ఆదాయ వృద్ధి జరిగింది, కానీ పోటీ ధర, విలువ-ధర మోడళ్లకు మారడం వల్ల తగ్గింది. అయితే ప్రోత్సాహకాలు, బ్యాటరీ ఉత్పత్తి కారణంగా మార్జిన్లు మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఏథర్ ఎనర్జీ: , రిజ్టా లాంచ్ కారణంగా అమ్మకాలు పెరిగాయి. సబ్సిడీ స్థోమతను పెంచింది, కానీ సబ్సిడీ తగ్గింపు దాని ధరలను ప్రభావితం చేసింది. అయితే పంపిణీ నెట్‌వర్క్ విస్తరణ మార్కెట్ పరిధిని బలోపేతం చేసింది.స్టాక్స్ పనితీరు షేర్ల ప్రస్తుత ధర రూ.491. ఇది ఒక నెలలో 24 శాతానికి పైగా పెరిగింది. ఇది ఒక సంవత్సరంలో 50 శాతం వరకు రాబడిని ఇచ్చింది. షేర్ల ప్రస్తుత ధర రూ.59.90. ఇది ఒక నెలలో 45 శాతానికి పైగా పెరిగింది. అయితే ఈ సంవత్సరం

# దంత్ కాంతి నుంచి అలోవెరా జెల్ వరకు.. పతంజలి వ్యాపారం ఎంత పెద్దదో తెలుసా..?




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ గత ఐదు సంవత్సరాలలో తన పెట్టుబడిదారులకు దాదాపు 72 శాతం రాబడిని ఇచ్చింది. ఈ కంపెనీ ప్రస్తుతం %ఖీవీజ+ (ఖ్షీర్-వీశీజఱఅస్త్ర జశీఅంబఎవతీ +శీశీం%) రంగంలో తన ఉనికిని క్రమంగా మరింత బలోపేతం చేసుకుంటోంది. దంత్ కాంతి నుంచి అలోవెరా జెల్ వరకు పతంజలి వ్యాపారం ఎలా విస్తరించింది.. ఆదాయం ఎంత పెరిగింది అనేది తెలుసుకోండి..దేశంలోని ప్రసిద్ధ %ఖీవీజ+% కంపెనీ పతంజలి వ్యాపారం దేశంలో నానాటికీ పెరుగుతోంది. బాబా రామ్‌దేవ్ కంపెనీ పతంజలి ఫుడ్స్ %వీవీజ% రంగంలో తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకుంది. ఈ కంపెనీ ప్రస్తుతం దంత్ కాంతి, అలోవెరా, వ్యవసాయ ఉత్పత్తులు.. అలాగే తినదగిన నూనెలో వ్యాపారం చేస్తుంది. ఈ కంపెనీ వ్యాపారం ఎన్ని కోట్ల విలువైనదో ఈ కథనంలో తెలుసుకోండి..పతంజలి ఫుడ్ లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతం షేర్ మార్కెట్లో లిస్ట్ చేయబడింది. ఈ కంపెనీ లిస్ట్ అయినప్పటి నుండి, ఇది పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఆర్జించింది. గత ఐదు సంవత్సరాల గురించి మనం మాట్లాడుకుంటే.. పతంజలి ఫుడ్ లిమిటెడ్ షేర్లు పెట్టుబడిదారులకు దాదాపు 72 శాతం గొప్ప రాబడిని ఇచ్చాయి. 5 సంవత్సరాల క్రితం కంపెనీ షేర్లు రూ.1040 వద్ద ఉండగా.. నేడు అది దాదాపు రూ.743.90 పెరిగి రూ.1,784కి చేరుకుంది.కంపెనీ వ్యాపారం..పతంజలి ఫుడ్ లిమిటెడ్ %ఖీవీజ+% రంగానికి చెందిన ప్రసిద్ధ కంపెనీలతో పోటీ పడుతోంది. గత ఐదు సంవత్సరాలలో ఇది మంచి వృద్ధిని సాధించింది. ఇది పెట్టుబడిదారులకు గొప్ప లాభాలను ఆర్జించింది. ప్రస్తుతం, %దీూజు%లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 64,758 కోట్లుగా ఉంది.పతంజలి ఆహార పదార్థాలలో తినదగిన నూనె ప్రత్యేకమైనది..2024 ఆర్థిక సంవత్సరంలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అత్యధిక ఆదాయం ఆర్జించింది.. అంటే దాదాపు 70% పెరిగింది.. తినదగిన నూనెల విభాగం నుంచి అత్యధికంగా వచ్చింది. కంపెనీ ఆహారం, ఇతర %ఖీవీజ+% ఉత్పత్తులు దాదాపు 30% ఆదాయ వాటాను కలిగి ఉన్నాయి. పతంజలి ఫుడ్స్ ఒక భారతీయ %ఖీవీజ+% కంపెనీ, ఇది భారతదేశంలో వినియోగదారు ఉత్పత్తులు.. తినదగిన నూనెలను తయారు చేస్తుంది. ప్రత్యేక విషయం ఏమిటంటే పతంజలి ఉత్పత్తులకు డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.. దీని కారణంగా కంపెనీ ఆదాయం.. లాభం కూడా వేగంగా పెరుగుతోంది.పతంజలి ఏయే ఉత్పత్తులను విక్రయిస్తుందంటే..పతంజలి ఆహార ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఆయుర్వేద ఔషధాలను విక్రయిస్తుంది. ఆహార ఉత్పత్తులలో నెయ్యి, పిండి, పప్పులు, నూడుల్స్, బిస్కెట్లు.. ఇప్పుడు గులాబ్ జామున్, రసగుల్లా వంటి తీపి పదార్థాలు కూడా ఉన్నాయి. వ్యక్తిగత సంరక్షణలో షాంపూ, టూత్‌పేస్ట్, సబ్బు, నూనె మొదలైనవి ఉన్నాయి. దీనితో పాటు, పతంజలి ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తుంది.. వీటి గురించి కంపెనీ అనేక వ్యాధులను నయం చేయగలదని పేర్కొంది. పతంజలికి దేశవ్యాప్తంగా 47,000 కంటే ఎక్కువ రిటైల్ దుకాణాలు, 3,500 పంపిణీదారులు.. 18 రాష్ట్రాలలో అనేక గిడ్డంగులు ఉన్నాయి.

# నగరవాసులకు మెట్రో రైల్ గుడ్? న్యూస్.. సెప్టెంబర్ 6 అర్ధరాత్రి 2గంటల వరకు మెట్రో రైళ్లు



గణేశ్ నిమజ్జనాలను కనులారా వీక్షించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ప్రజలకు అసౌకర్య కలగకుండా రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 6వ తేదీన మొదటి రైలు ఉదయం 6గంటలకు మొదలుకుని అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు రాకపోకలు సాగిస్తాయని మెట్రో రైల్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ మహానగర వాసులకు శుభవార్త.. గణేశ్ నిమజ్జనాలను కనులారా వీక్షించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ప్రజలకు అసౌకర్య కలగకుండా రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 6వ తేదీన మొదటి రైలు ఉదయం 6గంటలకు మొదలుకుని అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు రాకపోకలు సాగిస్తాయని మెట్రో రైల్ అధికారులు తెలిపారు. అన్ని స్టేషన్ల నుంచి సెప్టెంబర్ 7వ తేదీ తెల్లవారు జామున 1 గంటకు చివరి రైల్ బయల్దేరి 2 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా బడా గణపతి ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర నేపథ్యంలో ఖైరతాబాద్, లక్డీకాపూల్ మెట్రో స్టేషన్లలో అదనపు సిబ్బందితోపాటు పోలీసులు, ప్రైవేటు సెక్యూరిటీతో పర్యవేక్షిస్తున్నామని హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు తెలిపారు. రద్దీకి అనుగుణంగా ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో అదనపు టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఖైరతాబాద్?కు వచ్చే మెట్రో ప్రయాణికులు స్వీయ క్రమశిక్షణ పాటించి మెట్రో భద్రతా సిబ్బందికి సహకరించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సేవలను భాగ్యనగర వాసులు వినియోగించుకోవాలని కోరారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ అదనపు బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తోంది. ఇక దక్షిణ మధ్య రైల్వే నగరవాసులకు గుడ్? న్యూస్ తెలిపింది. ఈ మేరకు ఎంఎంటీఎస్? అదనపు ట్రిప్పులను తిప్పనున్నట్లుగా వెల్లడించింది. నిమజ్జనం రోజు నుంచి మరుసటి రోజు తెల్లవారుజాము వరకు ఎంఎంటీఎస్? సర్వీసులకు నడిపిస్తామని అధికారులు తెలిపారు.

# పండగకు ముందు ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.. ఇప్పుడు పూర్తి పెన్షన్.. వివరాలివే!




%ూవఅంఱశీఅ ూఎష్ట్రవఎవ%: రిజిస్ట్రేషన్ లేదా కాంట్రిబ్యూషన్ క్రెడిట్ ఆలస్యం అయితే ప్రభుత్వం కూడా ఉద్యోగులకు పరిహారం చెల్లిస్తుంది. అలాగే %ఖూా% కింద అర్హత ఉన్న ఉద్యోగులు ఒకేసారి %చీూ%కి మారవచ్చని ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది..దీపావళికి ముందు కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఉద్యోగులకు ఒక పెద్ద బహుమతిని ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఏకీకృత పెన్షన్ పథకానికి సంబంధించిన నియమాలను నోటిఫై చేసింది. ఈ నియమాలు పెన్షన్, పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించినవి. కొత్త నిబంధనల ప్రకారం.. ఇప్పుడు %ఖూా% కింద 20 సంవత్సరాల సేవ తర్వాత కూడా పూర్తి పెన్షన్ లభిస్తుంది.ఇది కూడా చదవండి: %×ు= ఖీఱశ్రీఱఅస్త్ర% 2025: మీరు ఈ తప్పు చేస్తే రీఫండ్ రావడానికి 9 నెలలు పట్టవచ్చు!కొత్త పథకం కింద ఉద్యోగులు కేవలం 20 సంవత్సరాల రెగ్యులర్ సర్వీస్ పూర్తి చేసిన తర్వాత కూడా పదవీ విరమణ ప్రయోజనాన్ని పొందుతారు. వారికి పెన్షన్ ప్రయోజనం లభిస్తుంది. ఇంతకుముందు ఈ పరిమితి 25 సంవత్సరాలు. దీనిని తగ్గించాలని ఉద్యోగులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి దీపావళికి ముందు ప్రభుత్వ ఉద్యోగులకు గొప్ప బహుమతిని ఇచ్చింది.శుభవార్త.. గ్రేట్ ఇండియా ఫెస్టివల్ తేదీని ప్రకటించిన అమెజాన్ఇది కూడా చదవండి: %+శీశ్రీ ూతీఱఎవ%: బంగారం ధర రూ.1,25,000లకు పెరగనుందా? ఆందోళన రేపుతున్న బ్యాంకు రిపోర్ట్!ఈ సౌకర్యాలు అందుబాటులో..దీనితో పాటు %ఖూా% ఎంచుకునే ఉద్యోగులు పెన్షన్ కాకుండా అనేక ఇతర సౌకర్యాలను పొందుతారు. ఉదాహరణకు ఒక ఉద్యోగి సర్వీసులో ఉన్నప్పుడు వైకల్యానికి గురైతే లేదా ఏదైనా కారణం వల్ల మరణిస్తే, వైకల్యం సంభవించినప్పుడు ఉద్యోగి, అతని కుటుంబం %జజూ% పెన్షన్ నియమాలు లేదా %ఖూా% నిబంధనల ప్రకారం ఎంపికను ఎంచుకునే హక్కును కలిగి ఉంటారు. ఇది కుటుంబానికి సురక్షితమైన పెన్షన్ ప్రయోజనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱఎవశీ%: కొడుకు అమ్మయిలతో స్టేజీపై డ్యాన్స్..

అంతలో తల్లి ఏం చేసిందో చూస్తే నవ్వుకుంటారుయుపిఎస్ పథకం:జాతీయ పెన్షన్ పథకానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2025 ఏప్రిల్ 1న అమలు చేసింది. ఉద్యోగి, ప్రభుత్వం ఇద్దరూ ఈ పథకానికి సహకరిస్తారు. రిజిస్ట్రేషన్ లేదా కాంట్రిబ్యూషన్ క్రెడిట్ ఆలస్యం అయితే ప్రభుత్వం కూడా ఉద్యోగులకు పరిహారం చెల్లిస్తుంది. అలాగే కింద అర్హత ఉన్న ఉద్యోగులు ఒకేసారిమారవచ్చని ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఉద్యోగులు తమ పదవీ విరమణకు ఒక సంవత్సరం ముందు లేదా తీసుకోవడానికి మూడు నెలల ముందు ఈ పథకాన్ని ఎంచుకోవచ్చు.అయితే క్రమశిక్షణా చర్యలు లేదా అలాంటి దర్యాప్తు కారణంగా తమ పదవుల నుండి తొలగించిన ఉద్యోగులపై కూడా ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రస్తావించారు. అటువంటి పరిస్థితిలో ఆ ఉద్యోగులు మార్చలేరు. దీని కోసం 2025 సెప్టెంబర్ 30 తేదీని నిర్ణయించారు.

## దీపావళికి ముందే రైతులకు శుభవార్త అందుతుందా? పీఎం కిసాన్ 21వ విడత ఎప్పుడు?




%ూవీ ఖఱఅఖఱఅ ూఎష్ట్రవఎవ%: ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేయాలి. మీరు ఇంకా %వ-ఖ్జ%తోపాటు భూమి ఉన్నట్లు ధృవీకరణను పూర్తి చేయకపోతే మీ వాయిదాలు నిలిచిపోయే అవకాశం ఉంది. అలాగే మీ బ్యాంక్ ఖాతాను ఆధార్ కార్డుకు.. వ్యవసాయం అనేది భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఒక పెద్ద భాగం. దేశ జనాభాలో ఎక్కువ మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. అలాగే వ్యవసాయంతో ముడిపడి ఉన్నారు. కానీ రైతులు తరచుగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది. రైతులకు ఆర్థికంగా సహాయం చేయడానికి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన అనే గొప్ప పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱఎవశీ%: కొడుకు అమ్మయిలతో స్టేజీపై డ్యాన్స్.. అంతలో తల్లి ఏం చేసిందో చూస్తే నవ్వుకుంటారుఈ పథకం కింద ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతులకు 6 వేల రూపాయల సహాయం అందిస్తుంది. ఈ డబ్బు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు మూడు విడతలుగా, అంటే ప్రతి నాలుగు నెలలకు 2 వేల రూపాయల వాయిదాలలో జమ అవుతుంది. ఇప్పటివరకు దేశంలోని కోట్లాది మంది రైతులు ఈ పథకం 20 వాయిదాలను అందుకున్నారు. ఇప్పుడు రైతులు 21వ విడత కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు రైతులు 21వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి దీపావళికి ముందే ప్రభుత్వం ఈ విడత ఇస్తుందో లేదో అందరూ తెలుసుకోవాలనుకుంటున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజన రూ.20000 రూపాయల వాయిదాలు సాధారణంగా ప్రతి నాలుగు నెలలకు ఒకసారి వస్తాయి. చివరి 20వ విడత 2025 ఆగస్టు 2న విడుదలైంది. తదుపరి విడత 2025 నవంబర్ లేదా డిసెంబర్‌లో రావాల్సి ఉంది. మీడియా నివేదికల ప్రకారం.. 21వ విడత నవంబర్ లేదా డిసెంబర్‌లోనే వచ్చే అవకాశం ఉంది. అంటే ఈసారి దీపావళికి ముందు వాయిదా వచ్చే అవకాశం తక్కువ. కానీ ప్రభుత్వం ఇంకా ఖచ్చితమైన తేదీని ప్రకటించలేదు. రైతులు మరికొంత కాలం వేచి ఉండాల్సి రావచ్చు. వాయిదా రాకముందే ఈ పని చేయండి: ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేయాలి. మీరు ఇంకా తోపాటు భూమి ఉన్నట్లు ధృవీకరణను పూర్తి చేయకపోతే మీ వాయిదాలు నిలిచిపోయే అవకాశం ఉంది. అలాగే మీ బ్యాంక్ ఖాతాను ఆధార్ కార్డుకు లింక్ చేయడం కూడా అవసరం. ఈ పనులు పూర్తి చేయని రైతులకు తదుపరి వాయిదాకు డబ్బు లభించదు.

## నాసాలో కొత్త నియామకం.. భారత సంతతికి చెందిన వ్యక్తికి కీలక బాధ్యతలు




తన పదోన్నతి గురించి అమిత్ మాట్లాడుతూ, 'నాసాలో నా కెరీర్ మొత్తంలో మానవ అంతరిక్ష ప్రయాణంలో సాధ్యమయ్యే సరిహద్దులను అధిగమించడం అనే ఒకే ఒక లక్ష్యం నన్ను ముందుకు నడిపించింది. ఈ కొత్త పాత్ర మన చంద్రుడు-నుండి- అంగారక గ్రహ.. అమెరికా అంతరిక్ష సంస్థ నాసాలో కొత్త నియామకం జరిగింది. భారత సంతతికి చెందిన అమెరికన్ శాస్త్రవేత్త అమిత్ క్షత్రియకు ఒక ముఖ్యమైన బాధ్యత అప్పగించింది. అంతరిక్ష సంస్థ ఆయనను నాసా కొత్త అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. ఇది నాసాలో అతిపెద్ద పౌర సేవా పాత్రగా పరిగణిస్తుంది. అమిత్ గత 20 సంవత్సరాలుగా నాసాతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఇప్పుడు ఆ సంస్థ అగ్ర నాయకత్వంలో చేరాడు. అమిత్ నియామకం చంద్రుడు, అంగారక గ్రహాల కోసం అమెరికా ప్రణాళికలకు కొత్త ఊపునిస్తుందని నాసా తాత్కాలిక నిర్వాహకుడు సీన్ పి. డఫీ అన్నారు.ఇది కూడా చదవండి: %ఱూ% నుంచి దేశంలో మొట్టమొదటి హైపర్ స్పోర్ట్ స్కూటర్.. ప్రత్యేక ఫీచర్స్!బైక్ ప్రియులకు పండగ లాంటి వార్త.. భారీగా తగ్గనున్న బైక్‌ల ధరలు!అమిత్ క్షత్రియ అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రంలోని భారతీయ వలస కుటుంబంలో జన్మించాడు. అమిత్ తండ్రి ఇంజనీర్, తల్లి రసాయన శాస్త్రవేత్త. అమిత్ కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆస్టిన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు. అమిత్ 2003 లో నాసాలో చేరాడు. త్వరలోనే అతను సమర్థవంతమైన విమాన డైరెక్టర్ అయ్యాడు. ఇప్పటివరకు 100 మంది మాత్రమే నాసా మిషన్ కంట్రోల్ విమాన డైరెక్టర్ పాత్రను పోషించగలిగారు. ఆ 100 మందిలో అమిత్ కూడా ఒకరు.ఇది కూడా చదవండి: బిగ్ బిలియన్ డేస్ సేల్ తేదీని ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్.. వీటిపై భారీ డిస్కౌంట్లునాసా ఏం చెప్పింది?అమిత్ నాసాలో రెండు దశాబ్దాలకు పైగా గడిపారు. అలాగే అంతరిక్షంలో అమెరికన్ నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేశారు. ఆయన నాయకత్వంలో అధ్యక్షుడు ట్రంప్ పదవీకాలంలో చంద్రునిపైకి ధైర్యంగా తిరిగి రావడానికి ఏజెన్సీ సిద్ధమవుతుందని డఫీ అన్నారు.అమిత్ తన ప్రమోషన్ గురించి ఏమన్నాడు?తన పదోన్నతి గురించి అమిత్ మాట్లాడుతూ, 'నాసాలో నా కెరీర్ మొత్తంలో మానవ అంతరిక్ష ప్రయాణంలో సాధ్యమయ్యే సరిహద్దులను అధిగమించడం అనే ఒకే ఒక లక్ష్యం నన్ను ముందుకు నడిపించింది. ఈ కొత్త పాత్ర మన చంద్రుడు-నుండి- అంగారక గ్రహ వ్యూహం భవిష్యత్తును రూపొందించడంలో, వాణిజ్య అంతరిక్ష రంగంతో మా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో నాకు సహాయపడుతుంది' అని అన్నారు.

## బంగారం ధర రూ.1,25,000లకు పెరగనుందా? ఆందోళన రేపుతున్న బ్యాంకు రిపోర్ట్!

%+శీశ్రీ ూఫ్వ%: 2025లో ఇప్పటివరకు ప్రపంచ బంగారం ధరలు దాదాపు 33 శాతం పెరిగాయని నివేదిక హైలైట్ చేస్తుంది. దీనికి %ఖూా% ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య సడలింపు అంచనాలు, యూఎస్ ఆర్థిక వ్యవస్థపై నిరంతర సంస్థాగత ఆందోళనలు మద్దతు ఇస్తున్నాయి. 2025 మిగిలిన.. బంగారం ధరలను చూస్తే ఇప్పట్లో తగ్గేటట్లు కనిపించడం లేదు. రోజురోజుకు పరుగులు పెడుతోంది. ఒకప్పుడు రూ.90 వేల వరకు ఉన్న బంగారం ధర.. ఇప్పుడు ఏకంగా లక్షా దాటేసింది. పది గ్రాములకు రూ. 99,500 నుండి రూ. 110,000 వరకు ట్రేడవుతుందని, 2026 ప్రథమార్థంలో రూ. 110,000 నుండి రూ. 125,000 వరకు పెరుగుతుందని ఐసిఐసిఐ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ గ్రూప్ పరిశోధన నోట్ తెలిపింది. ఇది కూడా చదవండి: ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులకు శుభవార్త.. గ్రేట్ ఇండియా ఫెస్టివల్ తేదీని ప్రకటించిన అమెజాన్ 'మా అంచనాల కంటే అమెరికా డాలర్ తో పోలిస్తే ఇండియన్ రూపాయి భారీగా క్షీణించిన స్థాయిలో ట్రేడ్ అయినట్లయితే అంచనాలకు మించి ముప్పు మరింతగా ఉండే అవకాశం ప్రమాదం ఉంది. ఈ కాలానికి డాలర్‌తో రూపాయి మారక విలువ సగటున 87.00 %-% 89.00 మధ్య ఉంటుందని అంచనా వేశాం' అని నివేదిక పేర్కొంది.

### రెండు రోజుల లాభాలకు బ్రేక్

## రియాల్టీ, హెల్త్‌కేర్ స్టాక్స్‌కు భారీ నష్టం



దేశీయ ఈక్విటీ మార్కెట్లలో రెండు రోజుల లాభాలకు శుక్రవారం బ్రేక్ పడింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ రోజంతా ఒడిదొడుకులను ఎదుర్కొంటూ చివరకు నష్టాలతో ముగిసింది. గ్లోబల్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి నేపథ్యంలో రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్ కేర్ స్టాక్స్ పతనం అయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా నిధులు ఉపసంహరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 329.92 పాయింట్లు (0.43శాతం) నష్టంతో 76,190.46 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 428.63 పాయింట్ల పతనంతో 76,091.75 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 113.15 పాయింట్ల పతనంతో 23,092.20 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టర్బో, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ తదితర స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. మరోవైపు, హిందూస్థాన్ యూనీ లివర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభాలతో ముగిస్తే, టోక్యో మార్కెట్ నష్టాలతో స్థిర పడింది. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.5,462.52 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.27శాతం పుంజుకుని 78.50 డాలర్లు పలికింది.

## రూపాయి తీరు అధ్వాన్నం.. ఆగ్నేయాసియా దేశాల్లో తీవ్రంగా నష్టపోతున్నది భారత కరెన్సీనే

ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువే అత్యంత దారుణంగా పడిపోతున్నదని, దక్షిణ/ఆగ్నేయాసియా దేశాల్లో భారత కరెన్సీ తప్ప.. మరే దేశ కరెన్సీ కూడా ఇంత అధ్వాన్న రీతిలో ప్రదర్శన ఇవ్వడం లేదని ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పేర్కొన్నది. గత రెండేండ్లలో దాదాపు 5 శాతం, ఐదేండ్ల (జనవరి 2020 నుంచి)లో ఏకంగా 20 శాతానికిపైగా నష్టపోయిందని గురువారం తెలియజేసింది. ఇకపోతే రేటింగ్ ఉన్న 23 భారతీయ సంస్థల్లో 6 మాత్రమే బలపడుతున్న డాలర్‌తో ప్రభావితమవుతున్నాయని చెప్పింది.

### ఆర్బీఐ జోక్యంతో ఇబ్బందే: రాజన్

రూపాయి విలువ క్షీణతకు కారణం డాలర్ విలువ పెరుగుతూపోతుండటమేనని, ఇలాంటప్పుడు ఆర్బీఐ జోక్యం.. భారతీయ ఎగుమతుల్ని నష్టపర్చగలదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. దావోస్‌లో మాట్లాడుతూ.. గృహస్తుల వినియోగ సామర్థ్యం పెరిగేలా, ఉద్యోగావకాశాలు ఏర్పడేలా భారత ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ఇదిలాఉంటే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం మరో 9 పైసలు పడిపోయింది. 86.44 వద్ద స్థిరపడింది.

## మారుతి కార్ల ధరలకు రెక్కలు

రూ.32,500 వరకు పెంచిన ఆటోమొబైల్ దిగ్గజం



కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ..నూతన వాహన కొనుగోలుదారులకు షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అన్ని రకాల వాహన ధరలను రూ.32,500 వరకు పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వాహన ధరలను పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థ రూ.3.99 లక్షల ప్రారంభ ధర కలిగిన ఆల్టో కే-10తోపాటు రూ.28.92 లక్షల గరిష్ఠ ధర కలిగిన ఇన్విక్టో మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

### సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో వాహన ధరల పెంపు ఇలా..

కాంప్యాక్ట్ కార్ సెలేరియో రూ.32,500 వరకు పెరగనున్నది.

ప్రీమియం మాడల్ ఇన్విక్టో రూ.30 వేల వరకు అధికంకానున్నది.

మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాగన్-ఆర్ మాడల్ రూ.15 వేల వరకు ప్రియంకానున్నది.

స్విఫ్ట్ మాత్రం రూ.5 వేల వరకు పెరగనున్నది.

ఎస్‌యూవీ మాడళ్లు బ్రెజ్జా రూ.20 వేలు, గ్రాండ్ విటారా రూ.25 వేలు ప్రియంకానున్నాయి.

ఎంట్రీ లెవల్ స్మాల్ కారు ఆల్టో కే10 రూ.19,500, ఎస్-ప్రెస్ రూ.5 వేలు పెరగనున్నది.

ప్రీమియం కాంప్యాక్ట్ మాడల్ బాలెనో రూ.9 వేల వరకు అధికమవనుండగా, కాంప్యాక్ట్ ఎస్‌యూవీ ఫాంక్స్ రూ.5,500, కాంప్యాక్ట్ సెడాన్ డిజైర్ రూ.10 వేల వరకు ప్రియంకానున్నాయి.

## రెడ్డీస్ లాభం 1,413 కోట్లు




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.1,413 కోట్ల నికర కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.1,379 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం రెండు శాతం వృద్ధిని కనబరిచింది. అన్ని మార్కెట్లు ఆశించిన స్థాయిలో వృద్ధిని కనబరచడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.7,215 కోట్లుగా ఉన్న ఆదాయం ఈసారి రూ.8,359 కోట్లకు ఎగబాకింది. ఈ సందర్భంగా కంపెనీ కో-చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ మాట్లాడుతూ..నూతనంగా కొనుగోలు చేసిన ఎన్ఆర్‌టీ బిజినెస్ రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నదనని, నూతన ఔషధాలు విడుదల చేయడం, నిర్వహణ పనితీరు మెరుగుపడటం కూడా కలిసొచ్చిందన్నారు. గత త్రైమాసికంలో అమెరికా నుంచి రూ.3,383 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించింది. అలాగే భారత్‌లో విక్రయాలు రూ.1,180 కోట్ల నుంచి రూ.1,346 కోట్లకు పెరగగా, వృద్ధిపరంగా చూస్తే 14 శాతం అధికమైందన్నారు. యూరప్ నుంచి రూ.1,210 కోట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రూ.1,436 కోట్ల ఆదాయం సమకూరింది. మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు స్వల్పంగా తగ్గి రూ.1,289.35 వద్ద ముగిసింది.

# పన్ను తగ్గితేనే.. కొనేది




### మార్కెట్‌లో డిమాండ్, వినిమయ శక్తి పెరగాలంటే బడ్జెట్‌లో ఐటీకి కోతలు పెట్టాలి: బార్క్‌లేస్

రాబోయే వార్షిక బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ)ను ప్రభావవంతంగా తగ్గించాలని, అప్పుడే మార్కెట్‌లో వినిమయం, డిమాండ్ పెరుగుతాయని గురువారం బార్క్‌లేస్ ఇండియా ప్రధాన ఆర్థికవేత్త ఆస్తా గుడ్వానీ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలోనే వృద్ధికి ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుడ్వానీ పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ అండ్ సైప్లె పెరిగితే.. ప్రైవేట్ రంగంలోకి పెట్టుబడులూ పెద్ద ఎత్తున తరలివస్తాయని గుర్తుచేశారు.

### ఎక్సైజ్ సుంకం తగ్గాలి

ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా.. వ్యక్తిగత ఆదాయానికి ఊతమిచ్చినట్టేనని, కొనుగోలు శక్తిని పెంచినట్టే అవుతుందని ఈ సందర్భంగా బార్క్‌లేస్ అభిప్రాయపడింది. ద్రవ్యోల్బణం కట్టడికీ దోహదపడుతుందన్నారు. కాగా, కొత్త పన్ను విధానాన్ని మరింత మంది పన్ను చెల్లింపుదారులు ఎంచుకునేలా ఈసారి బడ్జెట్‌లో ఆకర్షణీయ మార్పులు చేసే అవకాశాలున్నాయని బార్క్‌లేస్ అంచనా వేస్తున్నది. ఇక గత ఏడాది తెచ్చిన చివరి బడ్జెట్‌లో ఉద్యోగ ట్యాక్స్‌పేయర్స్‌కు స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000లకు పెంచిన విషయం తెలిసిందే. అలాగే పెన్షనర్ల కోసం కుటుంబ పెన్షన్‌పై కొత్త పన్ను విధానం కింద మినహాయింపును రూ.25,000లకు పెంచారు.

### వృద్ధికి ఊతమివ్వాలి: పరిశ్రమ

వచ్చే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితుల్ని పెంచాలని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహించే నిర్ణయాలు తీసుకోవాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. సులభతర వ్యాపార నిర్వహణకు అనువైన ప్రోత్సాహకాలుండాలని, అప్పుడే దేశ జీడీపీకి బలం చేకూరగలదని ఆయా రంగాలు విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి పచ్చజెండా ఊపవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇది 74 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఇక 2014 నుంచి యథాతథంగానే ఉంటున్న గృహ రుణ వడ్డీ చెల్లింపులపై పన్ను మినహాయింపు పరిమితిని రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలన్న డిమాండ్లు నిర్మాణ రంగం నుంచి వస్తున్నాయి. పెరిగిన భూమి ధరలు, నిర్మాణ వ్యయం దృష్ట్యా ఇది తప్పనిసరి అన్న వాదనలు వారి నుంచి వస్తున్నాయి.

### నిర్మాణాత్మక సంస్కరణలు రావాలి: దువ్వూరి

ఈసారి బడ్జెట్‌లో రాజకీయంగా కష్టతరమైన నిర్మాణాత్మక సంస్కరణల్ని సైతం అమలుపర్చే దిశగా మోదీ సర్కారు వెళ్లాల్సిన అవసరం ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. అప్పుడే దిగాలుపడిన దేశ ఆర్థిక వృద్ధిరేటును తిరిగి ఉత్సాహపర్చవచ్చని, ఉద్యోగావకాశాల్నీ పెంచవచ్చన్నారు. 'కేంద్రంలో మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కారుకు ఇది తొలి పూర్తిస్థాయి బడ్జెట్. తమ అపారమైన రాజకీయ చతురతను ఉపయోగించి నిర్మాణాత్మక సంస్కరణలు తెచ్చేందుకు కృషి చేయాలి' అన్నారు. వ్యక్తుల చేతికి మరింత నగదు అందితే వినిమయం పెరుగుతుందని.. ఇది ఉత్పత్తి, ఉద్యోగ కల్పన, వృద్ధిరేటుకు దోహదం చేయగలదన్నారు. కాబట్టి ఆ దిశగా నిర్ణయాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

## జీవిత కాల గరిష్ఠానికి బంగారం

## ధర 11 నెలల్లోనే 32 శాతం పుత్తడి ధర పెరుగుదల



అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు ధగధగమని మెరుస్తున్నాయి. గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ. 17 వృద్ధితో రూ.82,900లకు చేరుకుని తాజాగా మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం బంగారం ధర రూ. 82,730 వద్ద ముగిసింది. గతేడాది ఫిబ్రవరి 23న రూ.62,720 పలికిన పది గ్రాముల బంగారం ధర గురువారం (2025 జనవరి 23) రూ.82,900 పలికింది. అంటే 11 నెలల్లోనే బంగారం బంగారం తులం ధర రూ. 20,180 (32.17 శాతం) పెరిగింది. వరుసగా ఏడో సెషన్‌లోనూ 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.170 పెరిగి రూ.82,500లతో తాజా జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం ఇదే బంగారం తులం ధర రూ.82,330 స్థిర పడింది. గత ఏడు సెషన్లలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.2,320 చొప్పున వృద్ధి చెందింది. ఇదిలా ఉంటే గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.93,500 పలికింది. బుధవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ గిరాకీ గల బంగారానికి దేశీయ బులియన్ మార్కెట్లో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ పుంజుకోవడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.19 (0.02 శాతం) పెరిగి రూ.79,583లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.422 (0.46 శాతం) తగ్గి రూ.91,522 లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,944 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 13.20 డాలర్లు (0.48 శాతం) తగ్గి 2,757.70 డాలర్లకు చేరుకుంది. యూఎస్ డాలర్, యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరల్లో రికవరీతో బంగారం ధరలు ఫ్లాట్ నుంచి నెగెటివ్‌గా మారాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. బుధవారం యూఎస్ డాలర్ ఇండెక్స్, ట్రెజరీ బాండ్లు పాజిటివ్‌గా ముగిశాయి. దీనివల్ల గురువారం బంగారం ధర పెరిగిందని సౌమిల్ గాంధీ తెలిపారు. వచ్చే ఒకటి, రెండు రోజుల్లో బంగారం రికార్డు గరిష్టాలకు చేరుతుందని అగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనిషా చైనానీ చెప్పారు. వివిధ దేశాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కూడా బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పుంజుకోవడానికి కారణమయ్యాయి. సిల్వర్ కామెక్స్‌లో ఔన్స్ వెండి ధర 1.03 శాతం పతనంతో 31.10 డాలర్లు పలికింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారని రెనిషా చైనానీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించే విధానాలతో ద్రవ్యోల్బణం పెరిగిపోయే అవకాశం ఉందని, యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించకపోవచ్చునని చెప్పారు. ప్రపంచంలోనే కెనడాలోనే ఎక్కువగా వెండి తయారవుతుంది. మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వెండిపై ట్రంప్ సుంకాలు విధిస్తారా..? లేదా..? అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.

## తక్కువ పెట్టుబడితో.. రోజుకు రూ.10 వేలు లాభం



ప్రభుత్వ ఉద్యోగాలా లేవు. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి ఎక్కడ చూసినా.. విపరీతమైన పోటీ ఉంది.. ఉంటోంది. దీంతో సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించుకొందామా? అంటే.. వాటిని ప్రారంభిస్తే.. నష్టాలు వస్తాయేమో అనే మీమాసం... పలువురిని టెన్షన్ పెడుతోంది. అలాంటి వేళ.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే వ్యాపారాలు కొన్ని ఉన్నాయి. అంతేకాదు.. ఓ వేళ మీరు వ్యాపారం ప్రారంభిస్తే.. ప్రభుత్వం సైతం మీకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తుంది. అదే గొర్రెల పెంపకం వ్యాపారం. ప్రస్తుత వేళ.. ఈ వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉంది. అంతేకాదు.. అతి పెద్ద వ్యాపారంగా కూడా ఎదిగింది. దీనిలో ఓ ప్రత్యేకత సంతరించుకొంది. ఇందులో నష్టం చాలా తక్కువగా ఉంటుంది. గొర్రెల మాంసం, పాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అందువల్ల ఈ వ్యాపారంలోని లాభాలు అధికంగా ఉంటాయి. నష్టాలు చాలా స్వల్పంగా ఉంటాయని ఈ వ్యాపారం చేసిన వారు చెబుతారు. గొర్రెల మాంసంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే గొర్రె పాలలో అధిక ఔషధ గుణాలు ఉంటాయి.ఇక గొర్రెల కాళ్ల నుంచి ఎన్నో రకాల ఉత్పత్తులు తయారవుతాయి. దీంతో గొర్రెల వ్యాపారంతో భారీగా నగదు సంపాదించవచ్చు. కానీ ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలంటే.. సరైన అవగాహన ఉండాలి. లేకుంటే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువ. గొర్రెల పెంపకంలో కొన్ని మెళకువలు: వీటి పెంపకంలో కొన్ని మెళకువలు పాటించాల్సి ఉంటుంది. వాటిని జాగ్రత్తగా పాటిస్తే.. మంచి ఆదాయం సమకూరుకోవచ్చు. ఓ వేళ గొర్రెలను పెంచుతోంటే.. వాటిని తరచు శుభ్రం చేయాలి. వాటికి ఫెనైల్ లేదా డిజిన్ఫెక్టెంట్ స్ప్రే చేయడం ద్వారా గొర్రెలను సంక్రమణాల నుంచి రక్షించవచ్చు. శుభ్రతే.. గొర్రెలకు వ్యాధుల నుంచి కాపాడుతోంది. ఇక గొర్రెలను చలికాలంలో చాలా ప్రత్యేకంగా చూసుకోవాల్సి ఉంది. చల్లని వాతావరణంలో గొర్రెలను వేడిగా ఉంచేందుకు... నేలపై పసుపు చల్లి.. నీటి నుంచి వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గోడలకు రంగ వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హానికరమన సూక్ష్మజీవాలను తొలగించవచ్చు. దీని ద్వారా గొర్రెలకు వేగంగా వ్యాధులు సంక్రమించవు. ఇక గొర్రెల వయస్సు, బరువు ప్రకారం.. పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. చలికాలంలో వాటికి రోగనిరోధక శక్తిని పెంచేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మటన్‌కు భారీగా డిమాండ్ ఉంది. అటువంటి పరిస్థితుల్లో.. ఈ వ్యాపారాన్ని చేపట్టేందుకు అత్యధికులు ఆసక్తి కనబరుస్తున్నారు. గొర్రెల పెంపకంలో మంచి సంరక్షణ, సరైన పోషకాహారం ఇవ్వడం ద్వారా ఇది రైతుల కోసం ఒక స్థిర ఆదాయ వనరుగా మారుతోంది. నిపుణుల సూచనలను పాటించడం ద్వారా గొర్రెల పెంపకం మరింత లాభసాటిగా మారుతోంది. ఈ వ్యాపారం వల్ల స్వల్ప వ్యవధిలో.. అధిక మొత్తంలో నగదు సంపాదించే అవకాశం ఉంది. అదీకాక ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలను కొంటే.. బ్యాంకులకు కానీ.. పశు సంవర్ధక శాఖ అధికారులను కానీ సంప్రదిస్తే.. అందుకు సంబంధించిన వివరాలను వారు వివరిస్తారు.

### జియో నూతన ప్రీపెయిడ్ ప్లాన్లు

టెలికం దిగ్గజం రిలయన్స్ జియో ప్రీపెయిడ్ యూజర్లకోసం కొత్తగా వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ సూచనల మేరకు డాటా అవసరంలేని కస్టమర్లకోసం తప్పనిసరిగా వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో కూడిన ప్లాన్లను ప్రవేశపెట్టాలనే సూచనలకు అనుగుణంగా జియో ఈ నూతన ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 84 రోజుల కాలపరిమితితో రూ.458 ప్లాన్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, వెయ్యి ఎస్ఎంఎస్‌లు, రూ. 1,958 ప్లాన్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్‌తోపాటు 3,600 ఎస్ఎంఎస్‌లు 365 రోజుల ప్యాక్‌ను అందిస్తున్నది.



# బెల్లంకొండ 'కిష్కింధపురి'.. ట్రైలర్ భయపెట్టిందా లేదా?

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హారర్ - మిస్టరీ కథతో రూపొందుతున్న ఆ సినిమాకు చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక పెగల్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సహా అన్నీ అప్డేట్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ మరో ట్రీట్ ఇచ్చారు. థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. నిశ్శబ్దం భయానకంగా, ధ్వని భయానకంగా ఉండే భయంకరమైన ప్రపంచానికి స్వాగతమంటూ మేకర్స్ రాసుకొచ్చారు. అయితే ఊరికి ఉత్తరాన.. దారికి దక్షిణాన.. అంటూ డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ చేయింది. కిష్కింధపురి అనే భయానక పట్టణంలో సువర్ణ మాయ అనే భయంకరమైన ఇంటి చుట్టూ కథ తిరుగుతుంది. హీరోహీరోయిన్ల బృందం ఆ ఇంట్లోకి వెళ్తుంది. అందులో ఏముందో తెలుసుకోవాలనుకుంటుంది అప్పుడే వారంతో ఒక పీడకల వ్యూహంలో చిక్కుకున్నట్లు తెలుస్తుంది. తమలోని దుష్టశక్తుల నుంచి తప్పించు కోవడానికి చేసే పోరాటాన్ని అనుసరిస్తారు. చివరకు ఏం జరిగిందనేది సినిమాగా తెలుస్తోంది. ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రైలర్ ఫుల్ వైరల్ గా మారింది. సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది. అయితే దర్శకుడు కౌశిక్ తెలుగు సినిమాలో అరుదుగా కనిపించే ఒక శైలిని అన్వేషించడం ద్వారా సాహసోపేతమైన అడుగు వేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేకమైన, ఉల్లాసకరమైన కథనంతో భయానక ప్రపంచాన్ని రూపొందించారు. కలవరపెట్టే నేపథ్యం, వెంటాడే సన్నివేశాలు భయపెడుతున్నాయి. అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందిస్తున్నాయి. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన పూర్తి నటనా నైపుణ్యాన్ని చూపించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటు ఎఫెక్టివ్ డైలాగ్ డెలివరీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కచ్చితంగా కమ్ బ్యాక్ ఇచ్చేలా కనిపిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ తన యాక్టింగ్ తో అదరగొట్టేలా ఉన్నారు. ట్రైలర్ చివర్లో గూస్ బంప్స్ తెప్పించారు. నెల్లూరు సుదర్శన్, హైపర్ ఆది సహా పలువురు కామెడీ పండిస్తూ ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ చిన్మయ్ సలస్కర్ తన వర్క్ తో మెప్పించారు. చైతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పెర్ఫెక్ట్ గా సెట్ అయింది. ఆర్ట్ డైరెక్టర్ డి. శివ కామేష్, ప్రొడక్షన్ డిజైనర్ మనీషా ఎ. దత్ సహకారం బాగుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవరాల్ గా ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటూ.. కిష్కింధపురిపై ఉన్న బజ్ ను ఫుల్ గా పెంచింది.




# ఫ్రాంచైజీ క్రేజ్‌తో హారర్ సినిమా హవా



జమానా కాలం నుంచి హాలీవుడ్ లో ఫ్రాంచైజీ సినిమాలు హవా సాగిస్తూనే ఉన్నాయి. యాక్షన్ థ్రిల్లర్లు, హారర్ సినిమాలు, స్పై యూనివర్శ్ లు, సూపర్ హీరో సినిమాలు, కాప్ డ్రామాలు .. జానర్ ఏదైనా కానీ ఒకసారి క్రేజ్ వచ్చిందంటే ఆ తర్వాత ఆ ఫ్రాంఛైజీ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా వేచి చూస్తారు. హాలీవుడ్ లో ఈ ట్రెండ్ చాలా కాలంగా ఉంది. బాలీవుడ్ లో రెండు దశాబ్దాల కాలంలో ఫ్రాంఛైజీ కల్చర్ బాగా ఉధృతమైంది. సౌత్ లో బాహుబలి ఫ్రాంఛైజీ సంచలన విజయం సాధించిన తర్వాత ఫ్రాంఛైజీ కల్చర్ అంతకంతకు విస్తృతమైంది. ఫ్రాంఛైజీలో మొదటి సినిమా సక్సెసైతే, ఆ తర్వాత వచ్చే సినిమాల కోసం ప్రేక్షకులు అమితాసక్తితో ఎదురు చూస్తారు కాబట్టి ఈ ఫార్ములా బాక్సాఫీస్ కి బాగా కలిసొస్తోంది. బాహుబలి, కేజీఎఫ్, పుష్ప, కాంతార దీనికి పెద్ద ఎగ్జాంపుల్.

సెప్టెంబర్ మొదటి వారంలో రెండు ఫ్రాంఛైజీ చిత్రాలతో పాటు ఒక వివాదాస్పద చిత్రం విడుదలకు సిద్ధమవుతున్నాయి. అయితే వీటిలో సూపర్ డూపర్ హిట్ ఫ్రాంఛైజీ %-%కాంజురింగ్%-% (హాలీవుడ్) నుంచి వస్తున్న కొత్త సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యం చెలాయించడం ఆలోచింపజేస్తోంది.

హారర్ జానర్ ఫ్రాంఛైజీల్లో కాంజురింగ్ కి అసాధారణమైన క్రేజ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లను సాధించిన ఫ్రాంఛైజీ ఇది. అందువల్ల ఇప్పుడు ఇండియాలోను ఈ సినిమా భారీ వసూళ్లను నమోదు చేయబోతోంది.అదే సమయంలో టైగర్ ష్రాఫ్ భాఘి 4 , వివేక్ అగ్నిహోత్రి వివాదాస్పద చిత్రం %-%ది బెంగాల్ ఫైల్స్%-% ముందస్తు బుకింగుల్లో వెనకబడడం చర్చగా మారింది. ది కాంజురింగ్-లాస్ట్ రైట్స్ సినిమాకి జాతీయ చైన్ లలో 34000 టికెట్లు అమ్ముడయ్యాయి. దీంతో పోలిస్తే కేవలం 7000 టికెట్ల అమ్మకాలతో భాఘి 4 రేసులో చాలా వెనకబడింది. ఇక %-%ది బెంగాల్ ఫైల్స్%-% చిత్రం వివాదాల కారణంగా ముందస్తు బుకింగులు అంతగా లేవు. కంటెంట్ బావుందని టాక్ వస్తే ఆ తర్వాత వసూళ్లు పెరిగే అవకాశం ఉంటుంది. భాఘి 4 ట్రైలర్ అధిక రక్తపాతం, దారుణమైన సన్నివేశాలతో జుగుప్స పుట్టించడంతో ఫ్యామిలీ ఆడియెన్ థియేటర్లకు వెళ్లడం కష్టం. కిల్, మార్కో తరహాలో ఏదో సంథింగ్ ఉంది! అనిపిస్తేనే భాఘి 4 సినిమా చూడటానికి జనం థియేటర్లకు వెళ్లే ఛాన్సుంటుంది. రొటీన్ గా ఉంటే ఎవరూ పట్టించుకోరు. ఏది ఏమైనా హాలీవుడ్ నుంచి వచ్చిన సినిమాలు ఇటీవల ఇండి యన్ బాక్సాఫీస్ ని శాసిస్తున్నాయి. ఇంతకుముందు ఫైనల్ డెస్టినేషన్ ఫ్రాంఛైజీలో కొత్త సినిమాతో పాటు, మిషన్ ఇంపాజిబుల్ సిరీస్ చివరి సినిమా కూడా భారత దేశంలో వసూళ్ల పరంగా హవా సాగిం చాయి. ఆ సమయంలో విడుదలైన భారతీయ సినిమాలను డామినేట్ చేసాయి. ఇప్పుడు ఈ శుక్రవారం బాక్సాఫీస్ రేస్ లో కాంజురింగ్ హవా కొనసాగుతోంది.



## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి.

ఈ పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంప తులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా

# ఫారిన్ లో మారుతి.. ప్రభాస్ వెళ్తే పని అయినట్లే!






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేం దుకు సిద్ధమవుతున్న విష యం తెలిసిందే. లైనప్ లో వివిధ సినిమాలు ఉండగా.. ఇప్పుడు మరికొద్ది రోజుల్లో థియేటర్స్ హారర్ కామెడీ ఎంటర్టైనర్ రాజా సాబ్ తో సందడి చేయనున్నారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న సినిమాను టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమాలో బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తుండగా.. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయితే మారుతి సినిమాల్లో నార్మల్ గా ఎంటర్టైన్మెంట్ మాములుగా ఉండదు. ఇప్పుడు రాజా సాబ్ లో కూడా ఫుల్ గా ఉండనున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ఇప్పటికే మేకర్స్ టీజర్ లో సినిమాలో మంచి కామెడీ ఉన్నట్టు చూపించారు. అదే సమయంలో ప్రభాస్ లుక్స్, యాక్షన్, డైలాగ్స్ హైలెట్ గా నిలిచాయి. సినిమాపై అంచనాలు కూడా క్రియేట్ చేశాయి. దీంతో మూవీ కోసం సినీ ప్రియులు, ఫ్యాన్స్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే సినిమా షూటింగ్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయింది. రెండు సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయి. ఆ పాటల చిత్రీకరణ కనుక కంప్లీట్ అయిపోతే షూటింగ్ కు గుమ్మడికాయ కొట్టనున్నారు మేకర్స్. ఇప్పుడు వాటిని షూట్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే గ్రీస్ దేశానికి మారుతి అండ్ టీమ్ వెళ్లింది. షూటింగ్ లొకేషన్స్ ను సెర్చ్ చేస్తోంది. వచ్చే నెలలో ప్రభాస్ గ్రీస్ వెళ్లనున్నారు. ఆ తర్వాత సాంగ్స్ షూట్ చేయనున్నారు. గ్రీస్ లోని వివిధ అందమైన ప్రదేశాల్లో ఆ రెండు పాటలను మేకర్స్ చిత్రీకరణ చేయనున్నారని తెలుస్తోంది. అయితే ఆ సాంగ్స్.. సినిమాలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తాయని సమాచారం. అభిమానులను విపరీతంగా అలరిస్తాయని వినికిడి. మొత్తానికి ప్రభాస్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ హిట్.. రాజా సాబ్ రూపంలో చేరనుందని ఇప్పటికే అంతా ఫిక్సయ్యారు. అదే సమయంలో రాజా సాబ్.. డిసెంబర్ 5వ తేదీన రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. కానీ సంక్రాంతికి విడుదలవ్వనుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్మాత విశ్వప్రసాద్ ఓ కార్యక్రమంలో.. జనవరి 9వ తేదీన సినిమాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. త్వరలో అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని సమాచారం.



## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి
## అందాల మాయ

గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



